
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :43 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఆగస్టు 07, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

### మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్



న్యూఢిల్లీ,ఆగస్టు 06(తెలుగు - వెలుగు): బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష



- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, 06(తెలుగు - వెలుగు): బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ మిగతా2లో...



## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

### 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్

హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు): 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ మిగతా2లో...

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు): బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ మిగతా2లో...


## భారత్‌కు ట్రంప్ బిగ్ షాక్..

### అదనంగా మరో 25 శాతం సుంకాలు విధింపు



వాషింగ్టన్:ఆగస్టు 06(తెలుగు - వెలుగు): భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి బిగ్ షాకిచ్చాడు. భారత్ పై అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించాడు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ.. భారత్ పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మళ్లీ 25 శాతం అదనంగా సుంకాలను విధించడంతో.. భారత్‌పై మొత్తం సుంకాలు 50 శాతానికి పెరిగాయి. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని, ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశాలలో భారత్ ఒకటి అని.. అందుకే భారత్‌తో తాము తక్కువ వాణిజ్య వ్యాపారాన్ని చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నాడు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందున రాబోయే 24 గంటల్లో భారత్ పై సుంకాలను భారీగా పెంచుతానని మంగళవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ చేశాడు. అన్నట్టుగానే ఒక రోజు గడవకముందే భారత్ పై మరో 25 శాతం అదనపు సుంకాలను విధించాడు.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



ఢిల్లీ, ఆగస్టు 06(తెలుగు - వెలుగు): దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. మిగతా2లో...

## ఉత్తరకాశిలో వరద బీభత్సం..

### - 28 మంది కేరళ పర్యాటకులు గల్లంతు



ఢిల్లీ,ఆగస్టు 06(తెలుగు - వెలుగు):ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం (ఆగస్టు 5) ఉత్తరా ఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హెూటళ్లను మిగతా2లో...



## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

హైదరాబాద్,ఆగస్టు 06(తెలుగు వెలుగు): గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, మిగతా2లో...

## యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?




ముంబై,ఆగస్టు 06(తెలుగు - వెలుగు):యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మిగతా2లో...



## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

హైదరాబాద్,ఆగస్టు 06(తెలుగు - వెలుగు): కేంద్రం హెూం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు మిగతా2లో...

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

### - ఈసీకి సుప్రీం ఆదేశం




2లో

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## ఉత్తరకాశిలో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, ITBP, NDRF, SDRF బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

## యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు. ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరపు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

### - ఈసీకి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 06(తెలుగు - వెలుగు):** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబి తా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీవో తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు-న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్% చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి పేజీ తరువాయి)

దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్‌తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు-ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్రం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

**సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్**

**జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా**



**న్యూఢిల్లీ,ఆగస్టు 06(తెలుగు - వెలుగు):** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు- చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎంకు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు- పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోందని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు-, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

## హైదరాబాద్‌లో డికె శివకుమార్

### - మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

**హైదరాబాద్,ఆగస్టు 06(తెలుగు - వెలుగు):** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం,
07 ఆగస్టు 2025




## గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, నీటి పారుదల వ్యవస్థ నిర్వీర్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి





**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, నీటిపారుదల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ముఖ్యంగా సాగునీరు వ్యవస్థ, మురుగునీరు విషయంలో ఎన్ని సమస్యలు ఉన్నా గాలికి వదిలేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. బుధవారం అనపర్తి మండలం పెదపర్తి లో తాపేశ్వరం సెక్షన్ లోని మండపేట ప్రధాన కాలువపై కుతుకులూరు నీటి సంఘం పరిధిలో రూ.4.72 లక్షలతో నిర్మించిన డైరెక్ట్ పైప్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో 23 వేల మంది రైతులకు రూ.17 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.22 లక్షల నిధులతో నిర్మించనున్న ఓ హెచ్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్, త్రాగునీటి కొళాయిలు, పైప్ లైన్లు కి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




పటాన్‌చెరు నియోజకవర్గం పటేల్‌గూడ గ్రామ పరిధిలోని సిద్ధార్థ్ ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోరుకున్నానని తెలిపారు.

## తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకున్న బిజెపి నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు

### - నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

తిరుమల తిరుపతి దేవుడు కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామిని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రీ వర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్వామివారిని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నట్టు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తనతో పాటు తన చుట్టూ ఉన్న సమాజం ప్రజలు అందరూ కలకాలం సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు శ్రీ వర్ధన్ రెడ్డి తెలిపారు. తనకు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ అయినా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..



## ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడమే టిహెచ్ఆర్ లక్ష్యం





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పిల్లల ఎదుగుదల,పోషకాహార లోపం తగ్గించడం,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం టేక్ హెూమ్ రేషన్ (టి హెచ్ ఆర్) ప్రధాన లక్ష్యమని కూటమి నేతలు ఓగిరెడ్డి రాధా కృష్ణారెడ్డి (రాధ),మండ రామారెడ్డి అన్నారు. బుధవారం అనపర్తి టీటీడీ కల్యాణ మండపం ఏరియాలోని అంగన్వాడీ కేంద్రం (270)లో గర్భిణిలు,బాలింతలకు ఓగిరెడ్డి రాధ, మండల రామారెడ్డి టేక్ హెూమ్ రేషన్ పంపిణీ చేశారు. అనంతరం తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా అనపర్తి సచివాలయం -4 అంగన్వాడి కార్యకర్తలతో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరమని అదేవిధంగా మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అంగన్వాడి కార్యకర్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యక ర్తలు పి మీరాబాయి,మంజు, వి కరుణ, సూర్య కుమారి, ఎంఎస్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గుమ్మడిదలలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం పోరాడిన మహానేత ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన చూపిన మార్గమే ఈ రోజు మనకు తెలంగాణను ఇచ్చిందని అన్నారు. ఆయన ఆలోచనలే తెలంగాణ ఉద్యమానికి బీజం వేశాయని, ప్రతీ తరం ఆయన త్యాగాలను గుర్తుంచుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంద భాస్కర్ రెడ్డి, మొగులయ్య, సదానంద రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్, మహిపాల్ రెడ్డి, వాసు దేవ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనాథ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కరకుదురులో పారిశుధ్య పనుల పట్ల సంతృప్తి






**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం కరకుదురు పంచాయతీలో జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ సభ్యులు శానిటేషన్ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించడం జరిగింది. బుధవారం కరకుదురు పరిశీలనకు వచ్చిన రిసోర్స్ సెంటర్ సభ్యులు డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నట్టు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పారిశుధ్య పనుల తీరు బాగుందని లోకల్ ట్రైనింగ్ సెంటర్ గా మార్చేందుకు అవకాశాలు పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందని డిపిఆర్సి సభ్యులు తెలిపారు. అయితే కొంత సమయం కావాలని పూర్తిస్థాయిలో శానిటేషన్, మంచినీళ్లు సరఫరా వంటివి పూర్తిస్థాయిలో కల్పించి తదుపరి లోకల్ ట్రైనింగ్ సెంటర్ గా మార్పు చేద్దామని సభ్యులు గ్రామ సభలో నిర్మించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలంతా ఆరోగ్యవంతగా ఉంటారని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని గ్రామ పెద్ద దత్తుడు సూచించారు. గ్రామానికి మరొక పారిశుధ్య కార్మికుని నియమించుకోవాలని పంచాయితీ కార్యదర్శి సూర్యలక్ష్మికి డి పి ఆర్ సి సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి, డిపిఆర్సి టీం సభ్యులు జి రాజ్ కుమార్,కె డేవిడ్ రాజు,పి రామకృష్ణ,కెఎల్ఎస్ గణేష్,సిహెచ్ లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## ఓం నమో వెంకటేశాయ నమః

### - మధుసూదనచారి రూ. 1లక్ష రూపాయలు చెక్ అందచేత

షాద్ నగర్ పట్టణంలోని జానంపేట లో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి లో భాగంగా ఈ రోజు క్రిస్టియన్ కాలనీ కీ చెందిన రిటైర్డ్ ఉద్యోగి మధుసూదనచారి తన గురువు గారైన కీ,, శే. బూర్గుల రంగన్నాధస్వామి దొర పేరు పైన రూ 1,00,000 (ఒక లక్ష రూపాయల) చెక్ ను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు కు అందచేసినారు ఇట్టి కార్యక్రమం లో శివ నాగయ్య, గంధం ఆనంద్, ఒగ్గు కిషోర్, భూపాల్ శ్రీనివాస చార్యులు తదితరులు పాల్గొన్నారు..



## ముత్తంగిలోని వీరభద్రీయ సంఘం భవన శంకుస్థాపనలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్





పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి గ్రామంలో తెలంగాణ వీరభద్రీయ కుల సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, కుల సంఘాల భవనాలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి. వీటివల్ల యువతలో చైతన్యం పెంపొంది, సంఘం అభివృద్ధికి దోహదపడతారు. భవిష్యత్తులో ఈ భవనాలు సామాజిక, సాంస్కృతిక కార్యకలాపాలకు కేంద్రబిందువులుగా ఉపయోగపడతాయి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ గారు, తెలంగాణ వీరభద్రీయ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభ్యున్నతికి జక్కంపూడి కృషి: మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి వారి అభ్యున్నతికి మాజీ మంత్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు కృషి చేసారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అనపర్తి నియోజకవర్గం పెదపూడి ఏరియా ఆసుపత్రిలో పేదలకు రొట్టెలు,దుప్పట్లు పంపిణీ చేశారు.దీనికి ముందు జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి "మాజీ ఎమ్మెల్యే సత్తి" పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నల్లమిల్లి విజయ రెడ్డి, సంపర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అద్దంకి ముక్తేశ్వర రావు, పెదపూడి మండల పార్టీ కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, జడ్పిటిసి వేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ మండ రాజా రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శ్రీ వెంకట రెడ్డి, తాతారెడ్డి, కరెడ్ల వెంకన్న బాబు, డోకు బుర్ర కృష్ణ మీనాక్షి, కుదుపూడి మాధవి లత శ్రీనివాస్, సమ్మంగి దుర్గాప్రసాద్, సుందరపల్లి సుధాకర్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ బ్యాగ్స్ బుక్స్ మెటీరియల్స్ పంపిణీ





సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ప్రభుత్వ పాఠశాలలో హెట్రో డ్రగ్స్ సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులకు హెట్రో ప్రతినిధులు భాస్కర్ రెడ్డి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాయకులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం బ్యాక్ బుక్స్ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. మెట్రో ప్రతినిధి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థిని విద్యార్థులకు మా యాజమాన్యం తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు... అలాగే నాయకులు యనగండ్ల నరేందర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలకు సహకారం అందిస్తున్న హెట్రో పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులకు కావలసిన మెటీరియల్స్ అందించడం అభినందనీయమని అలాగే రాబోయే రోజుల్లో జిన్నారం మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. విద్యార్థులు మంచి నాణ్యతమైన నైపుణ్యమైన విద్యా బోధనలు చేస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో బోధన చేస్తున్నారని వాళ్ళ సలహాలు సూచనలతో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో యాజమాన్య సిబ్బంది భాస్కర్ రెడ్డి భరత్ ప్రధానోపాధ్యాయురాలు స్థానిక నాయకులు పల్నాటి భాస్కర్ ఎనగండ్ల నరేందర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కోహిర్‌లో మల్లికార్జున స్వామి ఆలయ భూమి కబ్జాపై అందోళన



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 6:** కోహీర్ లోని మల్లికార్జున స్వామి మందిరానికి సంబంధించిన భూమిని స్థానికులు కబ్జా చేసి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ మల్లికార్జున దేవస్థానం సభ్యులు మున్సిపల్ అధికారులుతహశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ భూమిని కాపాడాలని కబ్జాను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వారి ర్యాలీ నిర్వహించారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ మహా ధర్నా..

- పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఇండియా బ్లాక్ ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలు, నాయకులు..
- కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్...






బీసీ రిజర్వేషన్లను 42% శాతానికి పెంచుతూ ఆ బిల్లు కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును పార్లమెంటు కు పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించే విషయంలో అలసత్వం చూపడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. బీసీ రిజర్వేషన్ లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..


# నులిపురుగులతో జాగ్రత్తలు పాటించాలి

- షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి
- జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం



నులిపిరుగులతో జాగ్రత్తలు పాటించాలని షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈనెల ఆగస్టు 11 వ తారీకు న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి ఫరూక్ నగర్ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రధానోపాధ్యాయులకు మరియు అంగన్వాడి సూపర్వైజర్లకు డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శిక్షణ కార్యక్రమాన్ని షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ నులిపురుగులు అనేవి మానవులలో ప్రేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెంది పరాన జీవులు అని, ఇవి మూడు రకాలు అని. ఎలిక పాములు నులిపురుగులు కొంకి పురుగులు అని చెప్పారు. నులిపురుగులు పిల్లలు ఆరు బయట వట్టి కాళ్లతో ఆడుకొనుటవలన, చేతులు కడుక్కోకుండా ఆహారము భుజించుటవలన, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట వలన, మరియు అపరిశుభ్ర పరిసరాలలో నివసించడం వలన సంక్రమిస్తాయని జే. శ్రీనివాసులు తెలియజేశారు. నులిపురుగులు పిల్లల కడుపులో ఉండడం వలన రక్తహీనత, పోషకాలలోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియు ఆందోళన, కడుపునొప్పి, వికారము, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఇలాంటి లక్షణా లు ఉన్నవారికి ఆల్బెండజోల్ మాత్ర మ్రింగించినట్లైతే, పిల్లల్లో రక్తహీనతను నియంత్రిస్తుంది అని, పోషకాల గ్రహతను మెరుగుపరుస్తుందని, వీటి వలన పిల్లల్లో ఏకాగ్రత, విద్యను నేర్చుకోగల సామర్థ్యంను, పని సామర్థ్యాన్ని పెంచుతుందని, పర్యావరణంలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందని జె.శ్రీనివాసులు తెలియజేశారు. తదుపరి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు 11 వ తారీఖున అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో, కాలేజీలోని 1 నుండి 19 వయసు గల విద్యార్థులందరికీ ఆల్బెండెడ్ జోల్ టాబ్లెట్ల ను మ్రింగించాలని చెప్పారు. 1 నుండి 2 సంవత్సరముల విద్యార్థులకు ఆఫ్ టాబ్లెట్ క్రష్ చేసి వాటర్ లో కలిపి తాపాలని చెప్పారు, 2 నుండి 3 సంవత్సరముల విద్యార్థులకు ఒక టాబ్లెట్ పౌడర్ చేసి వాటర్ లో కలిపి తాపాలని తెలియజేశారు. 4 నుండి 19 సంవత్సరం గల విద్యార్థులకు ఒక ఆల్బెండ జోల్ టాబ్లెట్ ను నమిలి మ్రింగమనీ చెప్పాలని తెలియజేశారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను ఒకేరోజు అన్ని స్కూళ్లలోని విద్యార్థులకు మ్రింగించడం వలన ఈ నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని అరికట్టవచ్చని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, బూర్గుల వైద్య అధికారి డాక్టర్ రాఘవేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఎం పిహెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, అమృత, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, లింగం రవికుమార్ మరియు ఫరూక్ నగర్‌లోని అన్ని,ప్రైవేటు స్కూల్‌ల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు..

# కట్టమైసమ్మ తల్లి ప్రతిష్ఠాప మహోత్సవంలో బిఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

సిద్ధార్థ ఎన్‌క్లేవ్‌లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ కట్టమైసమ్మ తల్లి ప్రతిష్ఠాప మహోత్సవం ఎంతో ఘనంగా, వైభవంగా జరగడం జరిగింది. వేదఘోషల మధ్య, పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు ఎంతో ఉత్సాహంగా తల్లి దర్శనాన్ని పొందారు. ఈ పుణ్య ఘట్టానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శ్రీ ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు, తల్లి కట్టమైసమ్మ వారి ఆలయ ప్రతిష్ఠాప మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు అందరి కుటుంబాలపైనా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంపద, ఆరోగ్యం, ఆనందం తల్లి అనుగ్రహంతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అలాగే, ఈ పవిత్ర కార్యక్రమంలో ఎడ్ల రమేష్ గారు, కార్తీక్ గారు, శ్రీనివాస్ గారు, చందు గారు, శంకర్ గారు, మహేష్ గారు తదితరులు పాల్గొని తల్లి కట్టమైసమ్మకు తమ భక్తిని అర్పించారు. ఈ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు మరియు మలియ కాలనీవాసులు ఎంతో భక్తితో శ్రద్ధగా నిర్వహించారు.

# బీఆర్ఎస్ హయాంలో వచ్చిన ప్రొసీడింగ్స్ అవి..

- షాద్ నగర్‌ను ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారు
- కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు




బీఆర్ఎస్ హయాంలో షాద్ నగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేపట్టిన అభివృద్ధి పనులు నియోజకవర్గ ప్రజలకు తెలుసని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం ఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్లు బచ్చలి నర్సింహా, కానుగు అనంతయ్య, నాయకులు పిల్లి శేఖర్, యాదగిరి తెలిపారు. షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ షాద్ నగర్ లో కాంగ్రెస్ నాయకుల వింతపోకడలు చూస్తుంటే నవ్వాలో, ఏడ్వాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో 90% పనులు జరిగాయని ఇంకా కొన్ని పనులు పెండింగ్ ఉన్నందున వాటి కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ టియుఎఫ్ఐడిసికి మొత్తం 37 కోట్లకు ప్రొసీడింగ్స్ పంపించారని అంతలోనే ఎలక్షన్స్ వచ్చాయని పేర్కొన్నారు. తరువాత ఇదే ప్రొసీడింగ్స్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేయించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన శంకుస్థాపనలకు తిరిగి మళ్ళీ టెంకాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి వార్డులో కొంతమంది కాంగ్రెస్ ప్రైవేట్ సైన్యం టేపులు పట్టుకొని కొలుస్తున్నారని వెంట ఇంజనీర్లు కూడా లేరని పేర్కొన్నారు. 11,12,13,14,15 వార్డులలో ఎం అభివృద్ధి చేశామో చూయిస్తామనీ, 90% పనులు అయిపోయాయని కొద్దీ పనులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కొత్త బిచ్చగాళ్ళు పొద్దెరగడు అన్నట్టు ఎవరికో పుట్టిన బిడ్డకీ నేను పేరు పెడుతా, నేను ముద్దు పెడుతా అంటే ఎట్లా అని తీవ్రమైన వ్యాఖలు చేశారు.

# రైతుల కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ఫరూక్ నగర్ మండలంలో వ్యవసాయ రైతులకు లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం
- నూతన ట్రాన్స్ఫార్మర్లను అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే
- ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంధ్రాతి బాలరాజు గౌడ్

షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు 22 నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, 10 కిలోమీటర్ల కండక్టర్, 3కిలోమీటర్ల కేబుల్, 200 పోల్స్ మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యుత్ సిఎండి ముషారఫ్ ,విద్యుత్ డిఈ శ్యాంసుందర్ రెడ్డి, విద్యుత్ ఏఈ లకు ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి చొరవతో గత మూడు నెలల్లో రైతుల కోసం 100 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించడం జరిగిందని వచ్చే 3 నెలలలో నెలకు 20 ట్రాన్స్ఫార్మర్ల చొప్పున మంజూరు చేయించి ఫరూక్నగర్ మండలంలోని రైతులకు లో వోల్టేజ్ సమస్య లేకుండా చేస్తామని తెలిపారు. అతి త్వరలో షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 6 సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు



# దీక్షలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి







**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 6,:** బుధవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా చేపట్టి నిరసన దీక్షలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు

# షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ జన్మదిన వేడుకలు



షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జేఏసీ నేత కరుణాకర్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేళ జేఏసీ నాయకుడు కర్ణాకర్ జన్మదిన వేడుకలను జేఏసీ చైర్మన్ జనార్ధన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా జరిపారు. జయంతి వేడుకలను జరిపిన అనంతరం కరుణాకర్ కు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జేఏసీ చైర్మన్ జనార్ధన్, కన్వీనర్ నక్క బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, బుచ్చయ్య, అద్దెట్ల రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకుడు మేకల వెంకటేష్, టీఎన్జీవో నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జర్నలిస్ట్ కెపి, టిజీ శ్రీనివాస్ తదితరులు కరుణాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిసి ధర్నాలో సందేశాత్మక పాటతో ఆకట్టుకున్న ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** బిసి బిల్లు ఆమోదం కోసం ఢల్లీలో జరుగుతున్న మహాధర్నాలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే జారె సందేశాత్మక పాటను ఆలపించి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. బిసిల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.



## కేంద్ర ప్రభుత్వం వెంటనే 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి: కాట శ్రీనివాస్ గౌడ్







ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42% రిజర్వేషన్ల అమలును కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ: "బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుండింది. దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని కేంద్రం పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే ఢిల్లీలో జనసంద్రంగా జరిగిన ఈ ధర్నాలో భాగంగా కేంద్ర ప్రభుత్వాన్ని 42% బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

# తెలంగాణ జాతిపిత దైవ సమానులైన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

**• వేడుకల్లో పాల్గొని ఘనంగా నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.**



తెలంగాణ ఉద్యమ నేత మహాత్మ ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆహ్వానం మేరకు ఆయన జయంతి వేడుకలలో పాల్గొని జయశంకర్ సార్ ను వేనోళ్ల జ్ఞాపకం చేసుకున్నారు. జయశంకర్ సార్ జయంతినీ పురస్కరించుకొని పూలదండలతో అలంకరించి కొబ్బరికాయలు కొడుతూ జయశంకర్ అమరహే జయశంకర్ సార్ అమర్ హై జై శంకర్ సార్ ఆశయాలను సాధిద్దాం అనే నినాదాలతో జయంతి వేడుకలు జరుపుకున్నా రు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను సాధిద్దాం బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని సామాజిక న్యాయమే జయశంకర్ సార్ ఆశయమని ఎన్నోసార్లు సార్ చెప్పడం జరిగింది. మేము జయశంకర్ సార్ ఆశీస్సులు ఉన్నందున తప్పకుండా సామాజిక న్యాయం సాధిస్తామని తెలియజేస్తున్నాం. సామాన్యులకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వాళ్లకు కూడా విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అన్ని విధాల సహాయం జరిగేలా ఈ ప్రజాస్వామ్యంలో సాధ్యమే బహుజన రాజ్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరూ ఏకమై మన ఓట్లు మనం వేసుకుంటే ఎంపీ నుండి వార్డు మెంబర్ వరకు అందరూ గెలుపొందాలని, ఈ అగ్రవర్ణాల వాళ్ళు మనల్ని తొక్కి పెడుతున్నారని ప్రత్యేకమైన ట్రిక్స్ ప్లే చేసి మనల్ని వాడుకునీ ఆడుకొని విసిరేస్తున్నారు బీసీ సోదర సోదరీమణులారా అమ్ముడుపోకండి పదవుల కోసం పైసల కోసం చాలామంది బీసీలు అమ్ముడు పోవడం వల్ల మనం ఏకం కాలేకపోతున్నాం. ఐకమత్యం లేక అగ్రవర్ణాల ఎంగిలి మెతుకుల కోసం, వారి డబ్బులు పదవుల కోసం వాళ్ళ కాళ్ళ వేళ బడి వాళ్ల చుట్టే తిరగడం జరుగుతుంది సమయం ఆసన్నమైంది తిరగబడతాం ఉద్యమం చేద్దాం .పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మన సత్తా ఏమిటో సర్పంచ్ ఎలక్షన్స్ వార్డ్ మెంబర్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి జడ్పీ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అన్ని మనమే గెలుచుకుంటాం చైతన్యం వచ్చింది కానీ ఏకం కావడం ఐకమత్యంతో గెలవడం ఒకటే ఉంది. తెలంగాణ స్ఫూర్తిదాత జయశంకర్ సార్ ఆశీస్సులతో తప్పక సాధిస్తామని నమ్మకంతో బీసీల అందరి ఏకం కావాలని మన ఓటు మనం వేసుకోవాలని అన్ని విధాల మన సమస్యలకు మాస్టర్ కి అయిన అధికారాన్ని సాధిద్దాం అని పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిన్న కుగ్రామమైన అక్కన్నపేట ఆత్మకూరు మండలం వరంగల్ లో1934లో జన్మించినారు. తెలంగాణ దైవ సమానులు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చదువుకొని అంచెలంచెలుగా ఎదిగి వరంగల్ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా వైస్ ఛాన్సర్గా మరియు అనేక పదవులను పొంది తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు అమోఘం ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ,కొండ లక్ష్మణ్, బాపూజీ, మరియు ఎందరో మహనీయులను ఏకం చేసి ఉస్మానియా యూనివర్సిటీ గచ్చిబౌలి కేంద్రీయ విశ్వవిద్యాలయం మరియు హైదరాబాద్ లో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులను ఏకం చేసి పోరాటపటితో తెలంగాణ మార్గం ఏర్పాటు చేశారు తెలంగాణ సాధించింది కనులారా ఆయన చూడకపోయినా ఆయన వేసిన బాటలో ప్రణాళిక ద్వారా ఆయన యొక్క సలహాలు మేరకు పోరాటం చేసి ఉద్యమం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా తెలంగాణ సాధించడం జరిగింది. 1934 లో జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ స్వాతంత్రం చూడకుండానే 2011లో కన్నుమూశారు ఆయన స్వర్గస్తులైన కూడా తన జ్ఞాపకాలను వదిలి వెళ్లి ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను సాధించాలని ఇప్పటికీ అందరి నోళ్ళ ద్వారా బయటికి వస్తుంది తప్పకుండా బీసీలకు ఎస్సీ ఎస్టీ నిరుపేదలైన ప్రజానీకానికి న్యాయం జరిగే వరకూ అధికారం బహుజన రాజ్యం వచ్చేవరకు పోరాడుతూనే ఉంటామని చెప్పారు. జయశంకర్ సార్ జయంతి వేడుకలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ముదిరాజ్ శేరి లింగంపల్లి ఉపాధ్యక్షులు గోవింద్ చారి, రాజేష్, అందెల కిరణ్ యాదవ్, రఘు రాములు, కృష్ణ గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం రాజు, రజక సంఘం అశోక్, గౌడ సంఘం రాకేష్, పద్మశాలి సంఘం రాము, మరియు పెద్దలు అభిమానులు పాల్గొని జయంతి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రధాని మోదీని గద్దె దించుతాం

**• షాద్ నగర్ తాలూకా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్ • ఢిల్లీలో కేంద్రంపై షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుల విమర్శలు..**



బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వెనుకబడిన వర్గాల ప్రజలు సమర్థిస్తున్నారని షాద్ నగర్ తాలూకా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. ఢిల్లీలో జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఆమోదం పై జరిగిన ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రి ధర్నా కార్యక్రమానికి షాద్ నగర్ నుండి ఓబిసి సెల్ నాగులతో కలిసి ఆయన పాల్గొనట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని చంద్రశేఖర్ కేంద్రంపై విమర్శించారు..



# ఆగస్టు 7 నుండి 25 వరకు మండల్ జయంతి ఉత్సవాలు వాడవాడలో జరుపుకోవాలి

**అన్ని బీసీ సంఘాలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 18 రోజులపాటు బిందెశ్వర్ ప్రసాద్ జయంతి వేడుక ఉత్సవాలు జరుపుకొనుట కు నిశ్చయించడం జరిగింది. బీ. సీ.ల ఆరాధ్య దైవం బిందెశ్వర్ ప్రసాద్ మండల్ గారి జన్మదిన వేడుకలు వారం రోజుల పాటు ఉత్సవాలు జరుపుటకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక కార్యవర్గం ఆమోదం మేరకు వారం రోజులపాటు బీపీ మండల్ గా రి ఉత్సవాలు జరుపుకుంటున్నాము. బిందేశ్వర్ ప్రసాద్ మండల్ గారి జన్మదిన వారోత్సవాలలో భాగంగా ఈరోజు జయశంకర్ సార్ ప్రాంగణం లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద బీపీ మండల్ జన్మదినఉత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగింది. బిందెశ్వర్ ప్రసాద్‌మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూలతో సత్కరించి మండల్ గారిని ఆత్మసాక్షిగా హృదయపూర్వకంగా జ్ఞాపకం చేసుకోవడం జరిగింది. సామాజిక న్యాయం ఉద్దేశంతో విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు మండల కమిషన్ను ఏర్పాటు చేయడం జరిగింది. బీ. పి. మండల్ గారు 42 సిఫార్సులతో సమాజాన్ని ముఖ్యంగా పేదలైన బీసీలను ఉద్ధరించడానికి బీసీ రిజర్వేషన్లతో పాటు విద్య వైద్యం , ఉద్యోగం ఉపాధిమరియు అన్ని రంగాల విషయంలో 42 సిఫార్సులు ప్రభుత్వానికి రెకమెండ్ చేయడం జరిగింది. మండల్ గారు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం కేవలము మూడు నాలుగు సిఫార్సులని అమలు చేసి మిగిలిన వాటిని అమలు చేయకుండా బీసీలకు అన్యాయం చేయడం బీసీలు గమనించాలి. ఈ సందర్భం పురస్కరించుకొని బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ఈ అగ్రవర్ణాలు మనకు ఎన్నటికీ న్యాయం చేయరు అడుక్కుంటే అధికారం రానే రాదు కేవలం ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాలు అధికారం గుప్పెట్లో పెట్టుకుని పేదలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అన్యాయం చేస్తున్నారు అధికారమే లక్ష్యంగా పనిచేద్దామని ఉద్యమించి విప్లవ రూపంలో పోరాటం చేసి అదరం కలిసిఅధికారం సాధిద్దాం ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలను మైనార్టీలను కలుపుకొని బీసీలు తమ ఓట్లు తాము వేసుకుంటే అధికారం సాధ్యమే అని గంటపతంగా చెప్పారు అధికారం అన్ని సమస్యలకు మాస్టర్ , కీ , అని పెద్దలు ఏనాడో చెప్పారు. మనం ఏకమవుదాం ముఖ్యంగా బీసీ ప్రజలారా అన్ని కులాలు అన్ని సంఘాలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఏర్పడింది చైతన్యం ఎంత వచ్చినా ఎవరి సంఘం వారికే.... అన్ని కులాలు సంఘాలువిడివిడిగా ఉంటే మనం బానిసల్లాగా ఉంటాం. ...విడిగా ఉంటే చెడిపోతాం ఏకమైతే మన ఓట్లు మనం వేసుకొని ఐకమత్యంతో అధికారం సాధించటానికి వీలుంటుంది .మండల్ గారి సిఫార్సులను కాగితాలకే పరిమితమైంది మన బీసీ లందరూ ఏకమై మేమెంతో మాకు అంత వాట కావాలని పోరాటమే మార్గం. రాబోవు స్థానిక ఎన్నికల్లో వార్డ్ మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పిటిసి కౌన్సిలర్ చైర్మన్ కార్పొరేటర్ మేయర్ అన్ని స్థానాలకు పోటీ చేసి బహుజన రాజ్యాధికార సాధనలో భాగంగా సత్తా చాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఉద్యోగుల్లారా యువకుల్లారా మహిళల్లారా బీసీ సంఘాల నాయకుల్లారా అభిమానులారా ముఖ్యంగా పేద వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న మనం ప్రతి ఒక్కరూ ఈ బీసీ ఉద్యమంలో పాల్గొనాలని మండల్ సిఫార్సులను అన్నిటిని అమలుపరిచే విధంగా పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా రాజకీయ ఆర్థిక మరియు విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అన్నింట మేమెంతో మాకు అంత మా జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలని అందులో భాగంగా పోరాటం చేస్తున్నామని అందరూ సహకరించి పాల్గొని అధికారం సాధించాలని పిలుపునివ్వడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ లోకల్ బాడీ ఎలక్షన్లో బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలందరూ సత్తా చాటి తమ యొక్క డిమాండ్లు సాధించుటకు బలాన్ని నిరూపించుకోవాలని అందరూ ఏకం కావాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీసులందరికీ పిలుపునిచ్చారు. రాజకీయ ఆర్థిక విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామని మీరందరూ సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేర్లింగంపల్లి బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు గోవిందరాజ్ చారి మల్లికార్జున శర్మ, రాజు గౌడ్, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, పద్మశాలి సంఘం కిషోర్, యాదవ సంఘం అందేలా కిరణ్ యాదవ్, మరియు బీసీ సంఘాలు అభిమానులు పెద్దలు పాల్గొని బి.పి . మండల్ గారి జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకోవడం బీసీలకు కనువిప్పు కలిగి ఐక్యతకు నిదర్శనం కావాలి.



## సాంకేతిక సమస్యతో ఎగిరిపోయిన "తల్లికి వందనం"

**• అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని చందంగా ఉందంటూ ఆవేదన**

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (రాజమహేంద్రవరం):** ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" సొమ్ము పడుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన అర్హులు కొందరికి అందలేదు.సచివాలయ సిబ్బంది లేదా ఇతర సాంకేతిక సమస్యా లోపామో తెలియదు కానీ ఆనేక మంది తల్లులు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "తల్లికి వందనం" సొమ్ము జమ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా అర్హత ఉన్నప్పటికీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నప్పటికీ కొద్దిమంది తల్లులకు "తల్లికి వందనం" సొమ్ము జమ కాకపోవడం ఆశ్చర్యంగా ఉందని తమ బాధ వ్యక్తం చేస్తున్నారు.అర్హత ఉన్నప్పటికీ వెబ్ సైట్ లో తల్లికి వందనం పథకంలో తల్లి పేరు కరెక్ట్ గా చూపించినప్పటికీ సొమ్ము పడకపోవడంతో తల్లులు గగ్గోలు పెడుతున్నారు.ఇక్కడికి వచ్చేటప్పటికి పేరు తప్పు ఎందుకు పడిందని ఆధార కార్డులు, ఇతర పత్రాలు సచివాలయంలో సమర్పించినప్పటికీ ఎందుకు పేరుల్లో తప్పులు దొర్లాయో అర్థం కావడం లేదని అన్ని అర్హతలు ఉండి తల్లికి వందనం పొందలేని తల్లులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పేరు నమోదు చేసేటప్పుడు సచివాలయంలో వెల్ఫేర్ లేదా ఇతర అధికారుల నిర్లక్ష్యం కారణమా అంటూ ప్రశ్నిస్తున్నారు.సచివాలయాల్లో అధికారులను చుములు మళ్లీ పడతాయా అని ప్రశ్నిస్తే తమకు ఏమీ తెలియదని మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని తెలపడం విశేషం.అన్ని ప్రూఫ్ లు ఇచ్చిన సచివాలయ సిబ్బంది చేసిన తప్పులకు మేము నష్టపోవాల్సి వస్తుందని బాధ వ్యక్తం చేస్తున్నారు.తల్లికి వందనం సొమ్ము గత రెండుసార్లు తల్లుల ఖాతాలో వేసినప్పటికీ ఇంకా మరికొంతమంది అర్హులు పేరులు తప్పుతో "మిస్" కావడంతో ప్రజా ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తల్లులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమం

**● పూజ కార్యక్రమాలు నిర్వహించిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి ● అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**

**● ధన్యవాదాలు తెలియజేసిన షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు**



షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులతో కోర్టు కాంప్లెక్స్ మరింత శోభాయమానంగా మారనుంది. షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు కాంప్లెక్స్ లో సిసి రోడ్డు నిర్మాణం కొరకై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సంప్రదించగా న్యాయవాదుల కోరికపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి తక్కువ కాలంలో మున్సిపల్ నిధులు కేటాయింప చేయించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రోత్సాహం అందించారు. మున్సిపల్ నిధులు కేటాయించడంతో కోర్టు కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి మరియు జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవీలు హాజరయ్యి పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి సిసి రోడ్డు పనులను ప్రారంభింపజేశారు. న్యాయవాదులు అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే అధికారులతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడానికి పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, శ్రీనివాస్ రెడ్డిలతో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంతోషం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కోర్టు కాంప్లెక్స్ లో బహుళ అంతస్తు నిర్మాణం కొరకై 8 కోట్ల రూపాయల అనుమతుల కు కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు కూడా న్యావదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన కార్యక్రమాలతో కోర్టు కాంప్లెక్స్ నూతన శోభను సంతరించుకొని ఉంది. కక్షిదారులకు అనుగుణంగా కోర్టు కాంప్లెక్స్ మారని ఉండడంతో అటు కోర్టు సిబ్బంది, ఇటుక కక్షిదారులు, మరొకవైపు న్యాయవాదులు సమిష్టిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా..**

**షాద్ నగర్ నియోజకవర్గం తరపున ప్రభుత్వానికి మద్దతు**

**హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, విజయశాంతి తదితరులు**






**ఢిల్లీ,ఆగస్టు6:** బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు బుధవారం పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా జరిగిన 42% బీసీల రిజర్వేషన్ పై వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఈ బిల్లుకు ఆమోదం తెలపాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఆయా తెలంగాణ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అదేవిధంగా నటి విజయశాంతి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు సైతం ఢిల్లీలో ధర్నాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఉద్ఘాటించారు పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి బిసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాల నుండి పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారనీ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ తెలిపారు. 42 శతం బీసీల రిజర్వేషన్ అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని కేంద్రం మెడలు వంచైన బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం ప్రజల తరపున ప్రభుత్వ ప్రతినిధిగా తాను కూడా మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు..

# ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు..



ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో నివాళులు పెద్ద ఎత్తున అర్పించారు. పూలమాల సమర్పించిన అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప జిల్లా మీడియా కన్వీనర్ గిరి మరియు టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ మరియు టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మరియు ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కల జలజ జిల్లేడు చౌదరిగూడ మండల బీసీ సేన అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్ తదితరులు జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో.. అసెంబ్లీ ఉపాధ్యక్షులు గడ్డమీది రమేష్ అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ షాద్ నగర్ టౌన్ బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి నందిగామ మండల ఉపాధ్యక్షులు నరసింహులు సాయి తదితరులు పాల్గొన్నారు..

# వాళ్లు పిల్లలను తెస్తున్నారు.. వీళ్లు టీచర్లను పంపించేస్తున్నారు..

**● డిప్యూటేషన్ల పేరిట గ్రామాలు దాటి పట్టణాలకు పంతుళ్లు ● గ్రామీణ విద్యార్థులకు తప్పని అవస్థలు.. ● ఫిర్యాదు చేసినా స్పందన లేదని కాంగ్రెస్ నేత "రాయికల్ శ్రీనివాస్" ఆగ్రహం.. ● రాయికల్ ప్రభుత్వ పాఠశాల దుస్థితి పై తీవ్ర అసహనం**




ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని గ్రామీణ నాయకులు ప్రైవేటు పాఠశాలలను వద్దని మరీ సర్కారు బడులకు పిల్లలను తెస్తున్నారు.. కానీ విద్యాశాఖ అధికారులు డిప్యూటేషన్ల పేరిట ఉన్న టీచర్లను వేరే ప్రాంతాలకు తరిమేస్తున్నారు.. దీనితో ఉపాధ్యాయులు పైరవీల ద్వారా పట్టణాలకు వెళ్లిపోతుంటే, గ్రామీణ బడులలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించడం లేదని షాద్ నగర్ కాంగ్రెస్ యువ నేత "రాయికల్ శ్రీనివాస్" ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 230 మంది విద్యార్థులు ఉన్నారనీ శ్రీనివాస్ వివరించారు. ఇక్కడ 14 మంది ఉపాధ్యాయులు వారికి పాఠాలు చెప్తున్నారు. నిజానికి ఈ సంఖ్య సరిపోదు. అయినప్పటికీ తాజా డిప్యూటేషన్ లో భాగంగా ఇక్కడి నుంచి 5 మంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద పంపిస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు గణిత ఉపాధ్యాయులు ఉండగా వీరిలో ఒకరు పదోన్నతి పై వెళ్ళిపోయారనీ ఇంకొకరిని తాజాగా డిప్యూటేషన్ మీద ఎలికట్టకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మిగిలిన 8 మంది ఉపాధ్యాయుల్లో ఒకరు హెచ్ఎం కాగా, ఇంకొకరు పిఇటి. పరిస్థితి ఇలా ఉంటే విద్యార్థి చదువు ఎలా ముందుకు సాగుతుందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి, మండల విద్యాధికారికి కూడా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ స్పందనలేదని అన్నారు. డిప్యూటేషన్లతో తమకు సంబంధం లేదని స్థానిక అధికారులు చెబుతున్నారని మరి పై అధికారులు ఎమ్మెల్యే నిర్ణయాలకు వారి ఆదేశాలను ఇలా భే ఖాతరు చేస్తారని శ్రీనివాస్ ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు మాన్పించి సమీప మోతి ఘనపూర్ గ్రామం నుంచి కూడా రాయికల్ కు విద్యార్థులను తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే ప్రభుత్వం



చెప్పినట్లుగా చదువులు ఎలా ముందుకు సాగుతాయని ఆయన అన్నారు. అధికారులు ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని రాయికల్ జడ్పీహెచ్ఎస్ లో ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ డిప్యూటేషన్లను రద్దు చేయకపోతే సంబంధిత విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను గ్రామస్తులతో సహా ముట్టడిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దిద్దల్ కృష్ణయ్య, ఎర్రోళ్ల యాదయ్య, మహమ్మద్ సమద్, బంగాళకాడి శీను, డీజే వేణు, డిజె శ్రీకాంత్, బాలు, సత్యం, సందీప్, వినయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# బడుగు జీవుల గుండెల నిండా.. గద్దరన్న ఉద్యమ జెండా..

**● కాంగ్రెస్ ఆదివాసి గిరిజన కోఆర్డినేటర్ పి రఘునాయక్ ● గద్దర్ అన్నకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాసంఘాల ఘన నివాళులు.. ● నేడు తెలంగాణ గుండె చప్పుడు గద్దర్ వర్ధంతి**



గద్దర్.. అంటే పేరు కాదు ఓ ఉద్యమం.. మనిషి కాదు.. ఒక చైతన్య గీతం.. ఉద్యమకారుడు కాదు.. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు.. అంటూ కాంగ్రెస్ గిరిజన, ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు ప్రశంసించారు. ప్రజా కవి గద్దర్ రెండవ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈనెల 3న ప్రారంభించాల్సిన గద్దర్ విగ్రహావిష్కరణ వాయిదా పడిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ కార్యక్రమానికి రావాల్సి ఉందని, బీసీ గర్జన లాంటి కార్యక్రమాలు ఉన్నందున ఆయన రాలేకపోయారని స్పష్టం చేశారు. త్వరలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రధాన ఒక్కగా పేరుపొందిన గద్దర్ బడుగు వర్గాలకు కూడు,గుడ్డ,ఇల్లు ఉండాలని కోరుతూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారని కొనియాడారు. తన మాటలను పాటలు గా అమలు ఎంతోమంది యువకుల్లో ఆయన స్ఫూర్తిని నింపారని ప్రశంసించారు. తెలంగాణ సాధించాలని సంకల్పించి ఉద్యమంలో కాలికి గజ్జ కట్టి ఆటపాటలతో చైతన్యం తెచ్చిన మహా నాయకుడు అని అన్నారు. ఈరోజు ఆయన మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరుకున్నారని, కానీ దురదృష్టవశాత్తు అంతలోనే ఆయన దివంగతులయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఆయన చూడలేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికలకు ముందు చివరిసారి రాహుల్ గాంధీని కలిసి ప్రజాపాలన ఎలా ఉండాలన్న విషయాలను ఆయన వివరించారని గుర్తు చేసుకున్నారు. ఆయన లేకపోయినా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఆయన అడుగుజాడల్లో నడుస్తుందని, ప్రజా వ్యతిరేక చర్యలపై పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, మసూద్ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రొఫెసర్ జయశంకర్ నిజమైన వారసులం మేమే

**● కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్ ● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ● హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, తదితర నాయకులు ● నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు..**



తెలంగాణ భవిష్యత్తు కోసం తన జీవితాన్నే అర్పించి ఎన్నో కలలు కన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధనలో నిజమైన వారసులు కాంగ్రెస్ నాయకులేనని కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్ స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘునాయక్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి నీళ్లు నిధులు నియామకాల విషయంలో ఎన్నో ప్రణాళికలతో రాష్ట్ర ఏర్పాటుకు శ్రమించారని తెలిపారు. ఆయన ఆశలు ఆశయాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కుటుంబ పాలనగా మార్చి గత పాలకులు ప్రజలను వంచించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడ్డాక ప్రజా పాలన వచ్చిందని తద్వారా ప్రొఫెసర్ జయశంకర్ ఆశలు ఆశయాలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశించినట్టుగానే ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోని 60 వేల ఉద్యోగాలను ఇచ్చామని అన్నారు. విద్య వైద్యానికి పెద్ద పీఠ వేశామని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలు ఎంతో అన్యానికి గురైన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న వాటిని సహకారం చేసుకునేందుకు తెలంగాణ వ్యాప్తంగా యువతి యువకులు మహిళలు ప్రజలు అన్ని వర్గాల వారు ప్రభుత్వానికి సహకారం అందించాలని అప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు సిద్ధిస్తాయని రఘు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జనార్ధన్, కరుణాకర్, కన్వీనర్ నక్క బాలరాజ్, నాయకులు నరసింహులు తిరుమల సత్యం రవీందర్ నాయక్ నర్సింహులు రాములు అర్జున్ కుమార్ మధురాపురం వెంకట్ రెడ్డి, శ్యామ్, అశోక్ ఆర్టీసీ నర్సింలు, టీఎన్జీవో నాయకుడు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు

# బూర్గులలో ఘనంగా మైసమ్మ బోనాల వేడుక..

**మైసమ్మకు నైవేద్యాల సమర్పణ ఆకట్టుకున్న మహిళల నృత్యులు..**





తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవం బుధవారం ప్రారంభమైంది. శ్రావణమాసం మొదటి వారంలో ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో మైసమ్మ బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరారు. యువకులు, డోలు వాయిద్యాలతో బోనం ఎత్తుకుని నృత్యాలు చేస్తూ ఉత్సాహం నింపారు. అమ్మవారికి బొట్టు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబం సభ్యుల సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. గ్రామస్థులు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# పేదల ఆరోగ్యమే ప్రధానం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- లింగారెడ్డి గూడా గ్రామానికి చెందిన పకీర్ పాషా కుటుంబ సభ్యులకు 2.5 లక్షల ఎల్.ఓ.సి ని అందజేసిన ఫరూక్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి
- ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు



పేదల ఆరోగ్యమే తమ ప్రభుత్వానికి ప్రధానమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడా గ్రామ నివాసి ఎండి పకీర్ పాషా ఆరోగ్యం బాగోలేదని ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి ద్వారా తెలుసుకున్నటువంటి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అతని వైద్య ఖర్చుల నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో వైద్యము నిమిత్తం 2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించడం జరిగింది. ఈ ఎల్. ఓ. సి.ని ఫరూక్ నగర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి మరియు లింగారెడ్డి గూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు నీమ్స్ హాస్పిటల్ కి వెళ్లి అతనికి ఎల్.ఓ.సి ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫకీర్ పాష కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శంకర్ గారికి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి గూడా గ్రామ కమిటీ అధ్యక్షుడు రంగంపల్లి సురేష్ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్, ఏం .మల్లేష్ పాల్గొన్నారు.. ది

# రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు: ఎమ్మెల్యే "నల్లమిల్లి"







**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు చొరవతో నరేంద్ర మోడీ సహకారంతో ప్రజా ప్రయోజనాల కోసం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరంలో రూ. 2.79 కోట్ల వ్యయంతో నిర్మించిన, నిర్మించే పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం,శంకుస్థాపన చేశారు. బుధవారం రామవరం లో రూ. 2.23 కోట్ల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్స్, రేటింగ్ వాల్స్, ఊర చెరువు అభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీమతి నల్లమిల్లి సత్యవతి మూలారెడ్డి కాలనీలో రూ. 55 లక్షల వ్యయముతో నిర్మించే బీటీ రోడ్డు కు ఎమ్మెల్యే నల్లమిల్లి, యువనేత మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రంగంపేట మండలం మర్రిపూడి లో రూ. ఒక కోటి 20 లక్షల వ్యయంతో మర్రిపూడి నుండి ఆర్ బి పట్నం వరకు చేపట్టే బీటీ రోడ్డు కి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి: మాజీ ఎమ్మెల్యే "సత్తి"

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని వైఎస్ఆర్ సిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కోరారు. బుధవారం అనపర్తి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే "సత్తి"ని కరకుదురు గ్రామ వైయస్సార్సీపి సమన్వయ కమిటీ అధ్యక్షునిగా నియమితులైన వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్న బాబు మర్యాదపూర్వకంగా కలువగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకిత భావంతో పనిచేసే వెంకన్న బాబుకు గ్రామ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షునిగా నియమించడం సముచితమేనని అన్నారు. కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పెదపూడి మండల పార్టీ కన్వీనర్ గుత్తుల రమణ, అనపర్తి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, పేపకాయల వెంకటరమణ, కోసూరి వాసు, ఉండ్రు సత్యనారాయణ, వాసంశెట్టి మాధవ తదితరులు ఉన్నారు.



# షాద్ నగర్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు

- న్యూ సిటీ కాలనీలోని ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు



తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ న్యూ సిటీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాది మంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు.సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, పార్టీ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి:** (ఏర్గట్ల, మండల) , ఏర్గట్ల మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలను యువకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువకులు మూడ్ దయానంద్, దొబ్బల రాజేష్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ మలిదశ తెలంగాణ సాధన ఉద్యమం నికి ఊపిరి పోసారని దీనితో తెలంగాణ ఏర్పాటు సభ్యమైనదని, ప్రజాయుద్ధ నౌక గద్దర్ తన పాటలతో ప్రజలను బడుగు బలహీన వర్గల ప్రజలను చైతన్యవంతం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మూడ్ దయానంద్, దోబ్బల రాజేష్ ముదిరాజ్, స్వామి, రవీందర్ యాదవ్,రంజిత్ యాదవ్, పారిపెల్లి భూమేష్ యాదవ్, ఇర పట్నం గంగారం, ఇందురు నడిపి సాయన్న, సున్నపు నడ్పి గంగయ్య, చెపూర్ రాజు, ముని మాణిక్యం నవీన్, శ్రీనివాస్, ఎంగలి గంగాధర్ గౌడ్, మాదస్తు భూమేష్, ఉషన్న, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**రామన్నపేట ఆగస్టు 6:** రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ రావుఫ్ అలీ,ఏపీఓ వెంకన్న,కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కమలాకర్,జూనియర్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

- 68 మందికి వైద్య పరీక్షలు
- ఎం.ఎల్.హెచ్.పి అంజలి




**చిన్న గూడూరు ఆగస్టు06:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము గుండం రాజు పల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 68 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు అవగాహన తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎన్ఎం నిర్మల, ఆశాలు ధనమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణగిరి దేవస్థానంలో శ్రీవెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం శనివారం రోజు తేదీ:09 ఆగస్టు 2025 నాడు అవుతుంది. ఆరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గిరిప్రదక్షణ ఉంటు ందని ఈ ప్రదక్షణలో పాల్గొనే భక్తులు హిందూ సంప్రదాయ దుస్తులతో ఆ రోజు స్వామి వారి పాదాల వద్దకు ముదస్తుగా చేరుకోని గిరి ప్రదక్షణలో పాల్గోనాల్సి ఉంటుంది అని స్వర్ణగిరి దేవస్థానం యాదాద్రి తిరుమల మానేపల్లి హిల్స్ భువనగిరి వారు భక్తులకు ముదస్తుగా సమాచారాన్ని తెలియజేయుచున్నారు.


# వనమహోత్సవం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన జడ్పీ సీఈఓ శోభారాణి





**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సిబ్బందితో సమావేశం నిర్వహించి వనమహోత్సవం మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపైన సిబ్బందికి పలుసూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రం నందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణములను పరిశీలించి లబ్ధిదారులకు మొక్కలు అందించి ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని తెలిపిన జడ్పీ సీఈఓ శోభారాణి.ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్, ఎంపిఓ జూలురు పద్మావతి, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ ఎపీఓ బొడిగే రమేష్ గౌడ్,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 06:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన నళు ృ ప్రభాకర్ రెడ్డి కుమారుడి వివాహ బోడుప్పల్ కేశవ గార్డెన్లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మందడి రామకృష్ణ రెడ్డి , ముగల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రోపెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్బంగా పూల మాల వేసి ఘనంగా నీవాళులు అరిపించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్,సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతి కార్యదర్సులు పాల్గొన్నారు.

## ఆలేరు బిజెపి కార్యాలయంలో చిన్నమ్మ సుష్మాస్వరాజ్ వర్ధంతి

### ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**యాదాద్రి భువన గిరి జిల్లా ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ బిజెపి కార్యాలయంలో బుధవారం రోజు తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారిచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సుక్కరాజు, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, జిల్లా ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటింటికి బిజెపి పోలింగ్ బూత్



**నరసింహుల పేట ఆగస్టు 6:** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్థానిక సంస్థ ఎన్నికల జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. దేశ సమగ్రత కోసం బిజెపిని ఆదరించాలి. కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు కరపత్రం ద్వారా ప్రతి ఇంటింటికి తెలియజేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కన్వీనర్ మెరుగు యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఏరనాగి కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నిలకుర్తి సత్యనారాయణ రెడ్డి బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, శారదా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ పలుకుబడితో డిప్యూటేషన్లు

**• అక్రమ డిప్యూటేషన్ల పై వెలిజర్ల గ్రామస్తుల ఆగ్రహం • మొన్న ఫిజికల్ సైన్స్ టీచర్లు నేడు బయోసైన్స్ టీచర్లు • తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులకు వేరు వేరు టీచర్లు ఉండాలని విద్యార్థి తల్లిదండ్రుల డిమాండ్ • మా టీచర్లు మాకే కావాలి మా పిల్లల భవిష్యత్తు ఆగం చేయొద్దు • వెలిజర్ల హెడ్మాస్టర్ తీరు పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తుల**



రంగారెడ్డి జిల్లాలోని ఫరుక్ నగర్ మండలం, వెలిజర్ల గ్రామ%శీ%లోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో, 258 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు, ఆరో తరగతిలో కేవలం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులే ఉండగా, 7, 8 ,9 ,10 తరగతి లకు ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నారు, తెలుగు మీడియం విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చెప్పే ఉపాధ్యాయుడు పాఠాలు చెబితే మా విద్యార్థులకు ఎలా అర్థమవుతాయి అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు, అంతేకాకుండా ఇంగ్లీష్ మీడియం చెప్పే ఉపాధ్యాయుడు తెలుగు మీడియం విద్యార్థులకు చెబితే పాఠాలు అర్థమవుతాయా అని నిలదీస్తున్నారు, ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలంటారు పాఠశాలలో చదివే విద్యార్థులకు నష్టం చేయడమే కాకుండా పాలసీ మ్యాటర్లో భాగంగా ఇక్కడున్న ఉపాధ్యాయులను వేరే చోటికి పంపి, వేరే దగ్గర పనిచేస్తున్న చేస్తున్న ఉపాధ్యాయులను తెచ్చి మా విద్య మా విద్యార్థులకు తాత్కాలికంగా బోధన చేయడం ఇది నష్టం కలిగించే విషయమని విద్యార్థుల పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు రంగారెడ్డి DEO స్పందించాలని, కోరుతున్నారు, తక్షణమే ఈ డిప్యూటీషలను నిలుపుదల చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు, గతంలో ఫిసికల్ సైన్స్ టీచర్లు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి వారి నివాసస్థలకు దగ్గర్లో ఉన్న స్కూల్లో రికమండేషన్ తో డిప్టేషన్ పేరుతో హైదరాబాద్ కు వెళ్లారు, ఈ అక్రమ డిప్యూటేషన్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన పాఠశాల ఉన్నత విద్యాధికారులే రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గి, ఇక్కడ పనిచేసే టీచర్లను మరో దగ్గరికి పంపించడం విద్యార్థులకు అన్యాయం చేయటమే అవుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ అక్రమ డిప్యూటేషన్లను నిలుపుదల చేయాలని విద్య హక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని కోరుతున్నారు, మొన్న మొన్న ఫిజికల్ సైన్స్ చెప్పే టీచర్లు డిప్యూటేషన్ పై వెళ్లగా నేడు బయలాజికల్ సైన్స్ చెప్పే ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో ఇతర గ్రామాలకు ఇతర పాఠశాలకు పంపించడం మా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనంటున్నారు వెలిజర్ల గ్రామంలో పనిచేస్తున్నటువంటి హెడ్మాస్టర్ పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన హెడ్మాస్టర్లు మా విద్యార్థులకు నష్టం జరుగుతుంది కాబట్టి నేను రిలీవ్ చేయను అని పట్టుబట్టి, డిప్యూటేషన్ చేసిన టీచర్లను రిలీవ్ చేయకుండా ఆపి, విద్యార్థులకు ఆ సబ్జెక్టును టీచర్ను అందుబాటులో ఉంచే ప్రయత్నం చేసేవారు, ప్రస్తుతమున్న హెడ్మాస్టర్ సుకిందర్ రెడ్డి నామమాత్రపు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాల అంటే చిన్న చూపు చూస్తూ, పేద విద్యార్థులు పట్ల అలసత్వం ప్రదర్శించడం అని ధోరణి వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి, విద్యార్థుల భవిష్యత్తుకు అన్యాయం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అగ్గిమెల్ల గుగ్గిలం అవుతున్నారు, గ్రామస్తులు అందరూ కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను సంప్రదించి మా పాఠశాల బలోపేతానికి మరియు విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు, ఇప్పటికీ రెండు నెలలు గడుస్తున్న జెడ్పిహెచ్ఎస్ వెల్జర్ల హైస్కూల్లో పాఠశాలలో ఫిజికల్ సైన్ టీచర్లు లేకపోవడం వల్ల మా విద్యార్థులు, నీట్, ఐఐటి జేఈఈ పరీక్షలకు పోటీపడే అవకాశం లేకుండా చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# తెలంగాణ ఉద్యమ నౌక ప్రొఫెసర్ జయశంకర్

**• షాద్ నగర్ జేఏసీ నేతలు జనార్ధన్, కరుణాకర్, బాలరాజ్ • ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి షాద్ నగర్ జేఏసీ నివాళి • జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళి అర్పించిన విద్యావంతుల వేదిక కన్వీనర్ టీజీ శ్రీనివాస్**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా షాద్ నగర్ జేఏసీ చైర్మన్ జనార్ధన్, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, కన్వీనర్ నక్క బాలరాజ్ ల ఆధ్వర్యంలో పలువురు జేఏసి నాయకులు నివాళు లర్పించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, పెళ్లి కూడా చేసుకోకుండా తన జీవిత సర్వస్వాన్ని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకే అంకితం చేశారని, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ నిజమైన బిడ్డగా వారు అభివర్ణించారు. తెలంగాణ భావజాల వ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. మలిదశ ఉద్యమ రథసారథిగా ఉద్యమకారులకు వెన్నంటే ఉంటూ.. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది అని అన్నారు. అందుకు



తెలంగాణవాదులంతా కంకణబద్ధులై ఉంటారని ఆశిస్తూ.. జోహార్ జయశంకర్ సార్.. జై తెలంగాణ అంటూ జేఏసీ నేతలు నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ టిజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ కు జన్మనిచ్చిన సొంత గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రభుత్వం ప్రకటించి అక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరసింహులు తిరుమల సత్యం రవీందర్ నాయక్ నర్సింహులు రాములు అర్జున్ కుమార్ మధురాపురం వెంకట్ రెడ్డి, శ్యామ్, అశోక్ ఆర్టీసీ నర్సింలు, టీఎన్జీవో నాయకుడు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు..

# 14 నెలలు గడిచిన నేతన్నకు అందని సాయం

**• వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి ఆగస్టు 06:-** కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటినప్పటికీ., కుటమి ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా చేనేతకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయక చేనేతలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది..అని జానం రవీంద్ర యాదవ్. రేపన సంజీవయ్య. బీసీ నాయకులతో కలిసి వైఎస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.గత సంవత్సరం ఆగష్టు7న చేనేత దినోత్సవం సందర్భంగా చంద్రబాబు వేదికపై నుండి ప్రకటించిన ఏ హామీ అయినా అమలు జరిగిందా..14 నెలలు గడిచింది, మళ్ళీ రెండవసారి చేనేత దినోత్సవం వచ్చేస్తుంది..నేతన్ననేస్తం.200 యూనిట్ల విద్యుత్.GST రద్దు.చేనేత ఫించను అమలు.ఆరోగ్య భీమా ఎప్పుడు అమలు జరుగుతాయి. బాబు గత వైయస్సార్ ప్రభుత్వం హామీఇచ్చి, అమలుచేసిన నేతన్ననేస్తం చేనేతలకు కరోనా కష్ట కాలంలో ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడిన ఈవిషయం మనందరికీ తెలిసిందే..దీనిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అమలు చేస్తామని చెప్పింది..గత జగనన్న వైయస్సార్ ప్రభుత్వం నేతన్ననేస్తం 5 విడతల విడుదల విడుదల చేసి చేనేతలకు ఎంతో చేయూతనందించారు జగన్మోహన్ రెడ్డి చేనేతులకు ఆర్థిక సాయం ఇచ్చిన తేదీలు.1వ విడత : 21 dec 2019 2వ విడత : 20 June 2020 3వ విడత.:10 Aug 2021 4వ విడత.: 24 Aug. 2022 5వ విడత.: 22 July. 2023 ఐదు విడుదలకు గాను నేతన్నలకు 1,20,000 ఆర్థిక సాయం అందించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ఒక సంవత్సరం నాలుగు నెలలు రెండు విడతల నేతన్ననేస్తం కోల్పోయాం రెండు విడుతులకు గాను 48 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం నేతనులకు బాకీపడినది..ఈ సంవత్సరం



అయినా అమలు చేస్తారనే స్పష్టత లేదు..కనీసం దీనికి ప్రత్యామ్నాయంగా పరిశ్రమకు ఏదైనా చేసారా అంటే అదీలేదు కూటమి ప్రభుత్వంలో చేనేతలకు రెండు సంవత్సరాల నేతన్న నేస్తం కోలిపోయాం కూటమి ప్రభుత్వం మాటలు చెప్పడమే గాని చేతల సాయం చేసే పరిస్థితి కనపడటం లేదు..ఇక ఉచిత విద్యుత్ విషయానికి వస్తే గత వైయస్సార్ ప్రభుత్వం100 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలుచేసింది,దానిని ప్రస్తుతం ఓటమి ప్రభుత్వం 200 యూనిట్లకు పెంచటం సంతోషమే కానీ చేనేతలకు పెద్దగా ఆర్థికంగా ఉపయోగంకాదు..ప్రస్తుతం 100 కన్నా కొందరు 10,20 యూనిట్లు ఎక్కువ మాత్రమే వినియోగిస్తారు.ఉచిత విద్యుత్ వలన ఎటువంటి ఉపయోగం ఉండదు కాబట్టి ఉచిత విద్యుత్తే కాకుండా చేనేతకు ఏడాదికి 30 వేల రూపాయలు అందించాలి..GST రద్దు అంచనాలలోనే ఉంది.. ఆరోగ్య భీమాపై కసరత్తు జరుగుతూ......ఉంది.ఫించన్లు విషయానికి వస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక 14 నెలల కాలంలో ఒక్క చేనేత ఫించను కూడా మంజూరు లేదు..చేనేత కార్మికులు మరణిస్తే భార్యకు వితంతుఫించను ఒక్కటి కూడా మంజూరులేదు..గత ప్రభుత్వం చేనేతలకు అమలచేసిన పథకాలు కూడా అమలు చేయకుండా, చేనేతలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం వలన కార్మికులకు తిరిగి ఆకలిభాదలు అప్పులతో చావులు పరిచయం అవుతున్నాయి కానీ కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా చలనం లేదు...కనీసం ఈ సంవత్సరం చేనేత దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం నేతన్న నేస్తం రెండు విడతల 48 వేల రూపాయలు అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుకుంటున్నాను.. అమలులోకి వస్తుందన్న ఉచిత విద్యుత్ మాత్రమే అమలు చేస్తారని మిగిలిన హామీల పరిశీలన లోనే కొనసా...గిస్తారని తెలుస్తుంది.. అలా కాకుండా..నేతన్ననేస్తం, మిగిలిన హామీలు కూడా తప్పనిసరిగా వెంటనే అమలు చేయాలి..నిజంగా చేనేతకు ఇచ్చిన హామీలు అమలు జరిగినప్పుడు మనందరం తప్పకుండా పాలాభిషేకాలు చేయాలి, చేద్దాం కూడా...అలా కాకుండా పరిశ్రమకు ఒక్క రూపాయి ఉపయోగం కలగకుండానే మనవాళ్ళ అత్యుత్సాహంతో పాలాభిషేకాల వలన ఎవరికి ఉపయోగం..వ్యక్తిగత ప్రయోజనాల కోసం,పదవుల కోసం చేనేత నాయకుల ముసుగులో పరిశ్రమకు అన్యాయం జరిగినా,నోరుమెదపనివారేగా చేనేతకు నిజమైన ద్రోహులు.. హామీల అమలు వలనకలిగే నిజమైన ఆనందం, పదవులు ఆశించి పాలాభిషేకాలు చేసే నాయకుల మోములలో కాదు,చేనేతల జీవితాలలో వెలుగులు ఉండాలి.!కాబట్టి చేనేత పరిశ్రమకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణం అమలు జరిపి,చేనేతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకోవాలని కోరుకుంటున్నాను అనే వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ఎద్దేవ చేశారు...

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం

# కొండాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులుగా గుమ్మడి సాయి



**శేర్లింగంపల్లి ఆగస్టు 06:-** మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం అధ్యక్షులుగా సాయి కుమార్ పటేల్ కి నియామకపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ మరియు బీజేవైఎం సిద్ధాంతాలు, ఆదర్శాలకు , నీతీ, నిజయితీ, నిబద్ధత, క్రమశిక్షణ చిత్తశుద్ధితో, వ్యవరిసస్తూ డివిజన్ లోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ, డివిజన్ లోని ప్రజలు , యువత ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ ,పరిష్కరించేదిశగా కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరవింద్, హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి,మాదాపూర్ బీజేవైఎం అధ్యక్షులు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే



**పత్తికొండ ఆగస్టు 06:-** దారి పట్టుకుని పోతూ ఉంటే దారి పక్కన ఏమన్నా జరిగితే చూస్తూ వెళ్లిపోవడం తప్ప ఏం చేయలేము అలాంటిది రహదారి పక్కన ఆటో ప్రమాదం జరిగి పదిమంది గాయపడితే, వాహనమాపి గాయపడిన బాధితులను 108 వాహనంలో చికిత్స కోసం తరలించి మానవత్వం చాటుకున్నారు మాజీ ఎమ్మెల్యే ఇది నంద్యాల జిల్లా డోన్ సమీపంలో జరిగిన సంఘటన. బుధవారం నంద్యాల జిల్లా డోన్ లో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడి రిసెప్షన్ వివాహ వేడుకలకు హాజరై తిరిగి వెళ్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సంఘటన స్థలం వద్ద తమ వాహనాన్ని ఆపి వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. గాయపడ్డ బాధితులను కర్నూలు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు కోరినట్లు తెలిసింది. ఇలాంటి సేవ భావం పది ఒకరిలో అలవాడాలని ఆమె కోరారు.

# మాజీ ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన మాజీ ఎమ్మెల్యే



**పత్తికొండ డోన్ ఆగస్టు 06:-** నంద్యాల జిల్లా డోన్ లో మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడి రిసెప్షన్ వేడుకలకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి రాఖీ కట్టి సోదరి భావం చాటుకున్నారు. బుధవారం డోన్ కి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆమె రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఆమెకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పారిశుద్ధ్య కార్మికుడిని పట్టించుకోండి



**రామాపురం ఆగస్టు 06:-** రామాపురం మండలం 24.06.2024 వ తేదిన , రామాపురం మండలం రెన్యూ గ్రామ పరధి లో వున్నా గువ్వలచెరువు గ్రామపంచాయతీ నందున వారిశుధ్య కార్మికుడి గా విధులు నిర్వహిస్తున్న సమయంలో, చిత్తూరు కన్నీళ్లు జాతీయ రహదారి 40 నెంబర్ జాతీయ రహదారి దాటుతున్న సమయంలో వెనుక భాగం నుండి కారు డికొనీ గాయపడినాడు, మెరుగు అయినా వైద్యం కొరకు,తమిళనాడు రాష్ట్రము వేలూరు లోని శ్రీ నారాయణి హాస్పిటల్ అండ్ రీసెర్స్ సెంటర్ నందు వైద్యం చేయించడం జరిగింది.వేలూరు హాస్పిటల్ నందునా భారీగా డబ్బులు ఖర్చు అయినందున భరించలేక తన సొంత ఊరికి తీసుకొని రావడం జరిగింది ఈ నిరుపేద ఎస్టి( సుగాలి) కుటుంబనికి చెందిన పేదవానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందేల నెలకు 15000 పెన్షన్ అందేలా తగు చర్య తీసుకోవాలని రెడ్డినాయక్ కుమారుడు నాగరాజు నాయక్ ప్రభుత్వాన్ని కోరారుం

# మధ్యవర్తిత్వంపై న్యాయవాదులతో సమీక్ష సమావేశం

**కర్నూలు ఆగస్టు 06:-**సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి సూచనలతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం కర్నూలు న్యాయ సేవ సదన్లో మధ్య వర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులతో మధ్యవర్తిత్వ కేసుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు. ఈ మీడియేషన్ ప్రక్రియ లో న్యాయవాదుల సహాయ సహకారాలు ఉంటే కేసులు ఎక్కువగా పరిష్కారమైతాయని తెలిపారు. ఈ సమావేశంలో మీడియేషన్ శిక్షణ పొందిన న్యాయవాదులు పాల్గొన్నారు.




# కావాలనే వైకాపా నాయకులు గొడవలు సృష్టిస్తున్నారు

**• టిడిపి ఇన్చార్జ్ బీటెక్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**



**పులివెందుల ఆగస్టు 06:-** కావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు రెచ్చగొడుతూ గొడవలు దిగుతున్నారంటూ పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు పేర్కొన్నారు బుధవారం మధ్యాహ్నం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సొంత మీడియా ఉందని అబద్ధం నిజం చేయాలని చూస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ప్రచారం చేసుకోవడం కోసం వైసీపీకి కనంపల్లె కోత్తపల్లె మాకు నల్లగొండువారి పల్లె లో అనుమతి ఇచ్చారు అలాంటప్పుడువేల్పుల రాము మరియు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మరి కొందరు కలిసి మా పార్టీ ఏజెంట్ల దగ్గరికి వచ్చి ప్రలోభాలు పెట్టి ఒత్తిడి చేశారు అని అన్నారు ఫోన్ రావడంతో మా వారు అక్కడికి వెళ్ళామని ఆ సమయంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు అని అన్నారు వారు ఎన్నికల ప్రచారం కోసం అడిగి గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగలేదు వారే వారికి పర్మిషన్ లేని గ్రామానికి వెళ్లి గొడవ చేసారని అన్నారు ఆ క్రమంలో మా వర్గానికి, అవతల వర్గంలో కొంత మందికి గాయాలు కావడం జరిగింది అన్నారు మా వారు కూడా కంప్లైంట్ ఇచ్చారు వారు కంప్లైంట్ ఇచ్చారు పోలీసులు నిజానిజాలు కలిసి చర్యలు చేపడతారు అన్నారు మంగళవారం జరిగిన గొడవలు లేని వ్యక్తుల పేర్లు పెట్టారు అని అన్నారు మా పార్టీ కార్యకర్తపై వేల్పుల రాము మా పార్టీ కార్యకర్తపై కులం పేరుతో దూషించారు. అందుకు అక్కడ గొడవ ప్రారంభమైంది అన్నారు అదేవిధంగామేము ఏ గ్రామానికి వెళ్ళినా పార్టీలో చేరుతున్నారు మా అధినేత పై ఇస్టారుసారం మాట్లాడితే ఉపేక్షించాం అని అన్నారు రాచమల్లు ప్రసాద్ రెడ్డి కావాలని రెచ్చగొడుతున్నాడని అలా రెచ్చగొట్టే ఉద్దేశం ఉంటే చెప్పు మేము మీ ప్రొద్దుటూరు కి వస్తాం ఒక సమయము ఒక తేదీ నిర్ణయించుకు ందాం అక్కడే బహిరంగంగా మీరు మేము తేల్చుకుందాం అంటూ బీటెక్ రవి సవాల్ విసిరారు ప్రజాస్వామ్యంలో ఎన్నికల జరుగుతుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోతాదని భయంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని బీటెక్ రవి పేర్కొన్నారు మా పార్టీ నాయకులు మాకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించాలని మేము చూస్తుంటే కావాలని రెచ్చగొడుతున్నారని వారు పేర్కొన్నారు మా కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము చేసిన అభివృద్ధి పనులే మమ్మల్ని గెలిపిస్తాయని అలాంటప్పుడు మేమెందుకు గొడవలకు దిగాలని పేర్కొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా ఫలితం మాత్రం కుటుంబ అభ్యర్థి విజయం సాధిస్తుందని పేర్కొన్నారు

# ఎన్నికల ప్రశాంతంగా నిర్వహిస్తాం: డిఐజి కోయ ప్రవీణ్ కుమార్



**పులివెందుల ఆగస్టు 06:-** పులివెందుల జరుగుతున్న జడ్పిటిసి ఉప ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తామని రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు బుధవారం సాయంత్రం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోయ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పర్యవేక్షణలో ప్రతిష్టకు పైన బందోబస్తులో జరుగుతుందని దానికి ఎలాంటి సందేహం లేదని డిఐజి పేర్కొన్నారు ఇప్పటికే జిల్లా సరిహద్దుల్లో వాహనాల తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎవరైనా ఘర్షణకు పాలు పడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సందర్భంగా కొందరు గత రెండు రోజుల నుంచి జరుగుతున్న ఘర్షణల సంబంధించి డిఐజి ని వివరణ కోరగా మేము అన్ని రాజకీయ పార్టీలకు స్థలాన్ని ప్రాంతానికి వెళ్లాలి అక్కడే ప్రచారాలు నిర్వహించుకోవాలని అలాంటప్పుడు ఎలాంటి గొడవలు ఉండవని ముందు వస్తదని సమాచారం ఇవ్వడం జరిగింది అని అందులో భాగంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి కణం పల్లె మరియు ఈ కొత్తపల్లిలో ప్రచారం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ వారికి నలపరెడ్డి పల్లె మరియు నల్గొండ పల్లెలో ప్రచారం నిర్వహించుకునేందుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు కానీ ఎలాంటి పర్మిషన్ లేకుండా పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మరియు రామలింగారెడ్డి తో పాటు మరికొందరు వ్యక్తులు వెళ్లడం అక్కడ ఈ గొడవకు కారణం అని అన్నారు అక్కడికి వెళ్లేవారు ముందే పోలీసులకు పర్మిషన్ ఇస్తే మేము వారికి భద్రత కల్పించేవారు అని అలా కాకుండా వారే వెళ్లి ఈ గొడవకు కారణం అయ్యారని చెప్పుకోవచ్చు అన్నారు ఎవరికి కేటాయించిన ప్రదేశాల వారు వెళ్తే ఎలాంటి గొడవలు ఉండవని అలా కాకుండా వెళ్తే ఎలా మేము ప్రొటెక్షన్ ఇవ్వగలమని అన్నారు ఇప్పటికైనా ఎవరి కేటాయించడం ప్రాంతాల్లో వారు ప్రచారం నిర్వహించుకోవాలని అలా కాకుండా అనవసరంగా వెళ్లి గొడవలు సృష్టించుకుంటే వాటికి పోలీసులు ఎలా బాధ్యతలు అవుతారని అన్నారు ఏదేమైనాప్పటికీ జరగబోయే ఎన్నికలకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు ఈ సమావేశంలో కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు పులివెందుల డిఎస్పి మురళి తో పాటు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు

# సీనియర్ సిటిజన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి


**• జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు ఆగస్టు 06:-** సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టం,2007 అమలుపై అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులు, తల్లిదండ్రుల నిర్వహణ, సంక్షేమం కోసం సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టం,2007 ను ప్రవేశపెట్టార న్నారు. తమను తాము ఆర్థికంగా పోషించుకోలేని తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లకు ఆర్థిక సహాయం సంరక్షణ అందించాలని ఈ చట్టం నిర్దేశిస్తుందన్నారు. నేటి సమాజంలో బంధాలు, అనుబంధాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు తమను చూసుకోవడం లేదని పిజిఆర్ఎస్‌లో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయ న్నారు. గుడివాడ ఆర్డీవో గా 2011 లో ఈ చట్టాన్ని అమలు చేస్తూ తల్లిదండులను నిర్లక్ష్యం చేసిన ఒక వ్యక్తికి రూ.10 వేలు నిర్వహణ మొత్తాన్ని మంజూరు చేయాలని ఫస్ట్ ఆర్డర్ పాస్ చేశానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రులు తమ పిల్లలు సంరక్షించని పక్షంలో మెయింటెనెన్స్ కోసం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ లేదా ఆర్డీవో కు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. నిర్వహణ ట్రిబ్యునల్ ద్వారా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ లేదా ఆర్డీవో లు ఈ దరఖాస్తులను విచారించి నిర్వహణ మొత్తాన్ని నెలకు గరిష్ట పరిమితి రూ.10 వేలు విధించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సీనియర్ సిటిజన్స్ హక్కులను కాపాడాలని, చట్ట ప్రకారంగా వైద్య సదుపాయాలు, వారికి లభించే అన్ని హక్కులను అందచేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్,ఆర్డీవోలను ఆదేశించారు.డివిజన్ల వారీగా ఎన్ని కేసులు వచ్చాయి అని సబ్ కలెక్టర్, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.పత్తికొండ డివిజన్లో 6 కేసులు రాగా 2 కేసులు పరిష్కరించామని, కర్నూలు డివిజన్లో 13 కేసులు రాగా 6 కేసులు పరిష్కరించామని, ఆదోని డివిజన్లో 13 కేసులు రాగా, ఆరు కేసులు పరిష్కరించామని సబ్ కలెక్టర్, ఆర్డిఓలు వివరించారు.ఆర్డర్ పాస్ చేసిన తర్వాత, అమలవుతోందా లేదా అని కూడా ఫాలో అప్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా అధికారులు కూడాఎక్కడైనా సీనియర్ సిటిజన్ లకు సంరక్షణ లేకపోతే, చట్టం గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో 15 వృద్ధాశ్రమాలు ఉన్నాయని, వాటిని జిల్లా అధికారులు విజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధాశ్రమాలు ఎలా నడుస్తున్నాయి, నిర్వహణ ఎలా ఉంది, ఏమైనా అవసరాలు ఉన్నాయా పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్వకేట్ మోహన కృష్ణ, రిటైర్డ్ డీఎస్పీ, అడ్వకేట్ పాపారావు, డా.నాగరాజు, రిటైర్డ్ ప్రిన్సిపల్ తదితరులు చట్టంపై అవగాహన కల్పించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రాయిస్ ఫాతిమా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బూత్ ఇన్చార్జిలకు సన్మానం.

**దేవనకొండ ఆగస్టు 06:-** దేవనకొండ మండలం పల్లెదొడ్డి గ్రామం బూత్ ఇంచార్జిలు 262.263.కాశీమ్, గీతా లకు ఐటీడీపి రామాంజి లకు పంచాయతీ కార్యాలయం క్లస్టర్ ఇంచార్జి బండిగింజల రంగన్న అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సూపరి పాలన తొలిఅడుగు లో బాంగంగా డోర్ టూ డోర్ తిరుగుతూ 100%పూర్తి చేసుకున్న సందర్బంగా వీరికి సన్మానం నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి గింజల రంగన్న,ఆకుల వీరేష్, పల్లెదొడ్డి. ఎంపీటీసీ. తిమప్ప.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. చింతపండు రాముడు,టీవీ. రామాంజిని, మంగలి విజయ్, సత్యన్న, కౌలుట్ల గిడ్డయ్య,బంగి రంగన్న,వడ్డే. గోవిందు, మరియు నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !



ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే- అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలింపులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో- అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా - అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే- మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రుత

**• ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి**



**హైదరాబాద్,ఆగస్ట్6:** అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు- పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు- పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు- పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం.ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ ఆక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు- తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు- పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు- న్నట్లు- గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టిన ట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకం గా వ్యవహరించినట్లు- పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

# తెలంగాణ ఉద్యమ పితామహుడు

**ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా**



**వరంగల్,ఆగస్ట్6:** తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడం ద్వారా ఆజన్మాంతం తెలంగాణ కోసం పరితపించిన ధీశాలి దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్. మన వనరులపై మనకే పూర్తి అధికారం కావాలని రావాలని గొంతెత్తి పోరాడారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం అని నిర్మొహమాటంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు-నిధులు-నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జన్మించారు. తెలంగాణ కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోయారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం కలిగి తెలంగాణ గొంతుకను అనేక సందర్భాల్లో అనేక చోట్ల వినిపించారు. బెనారస్ యూనివర్శిటీ- నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర పక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

**- కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి**



**అమరావతి,ఆగస్ట్6:** సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50-రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100- రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బా ర్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022-25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. మద్యం షాపుల తరహాలోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ హయాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి జారీ చేసిన లైసెన్స్‌లను గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త బార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. లైసెన్స్ ఫీజుల నిమిత్తం రెండు ప్రతిపాదనలను ఎ-కై- ÷-సజ్ శాఖ సిద్ధం చేసింది. నగర పంచాయతీల్లో రూ.35 లక్షలు, మునిసిపాలిటీ-ల్లో రూ.40 లక్షలు, నగరపాలక సంస్థల పరిధిలో రూ.45 లక్షలు మొదలు ప్రతిపాదన కాగా.. వరుసగా రూ.55 లక్షలు, రూ.65 లక్షలు, రూ.75 లక్షలు రెండో ప్రతిపాదనగా ప్రభుత్వం ముందుంచింది. అయితే ఖచ్చితంగా ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు పడాల్సిందేనన్న నిబంధన ఉంది. ప్రభుత్వం మొదటి ప్రతి పాదనకు మొగ్గు చూపుతుండగా ఆదాయం తగ్గుతుండడంతో ఏంచేయాలో ప్రశ్నార్థకంగా మారింది.

తెలుగు-వెలుగు
గురువారం,
07 ఆగస్టు 2025



# సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

**● ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల**



టీమ్ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాకింగ్స్‌లో సత్తా చాటాడు. రీసెంట్‌గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్‌తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్ కెరీర్‌లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్‌లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్‌లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్‌లో 59వ ప్లేస్‌లో ఉన్నాడు. ప్రసిద్ధ్‌కు కూడా ఇదే కెరీర్ అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్‌తో బుమ్రా టాప్‌లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్, 5 రెండో ఇన్నింగ్స్) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్‌లో ఓవరాల్‌గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్ లోడ్ లేకుండా సిరాజ్ ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్‌లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్ విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతుడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్‌సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆల్‌రౌండర్ల లిస్ట్‌లో టాప్‌లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్‌తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్‌లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్‌లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వరుసగా ఉన్నారు.

# ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్

ICC టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు, అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 908 రేటింగ్ పాయింట్లతో టాప్ పొజిషన్ కొనసాగిస్తున్నాడు. ఇంగ్లాండ్ కే చెందిన హ్యారీ బ్రూక్ 2, కేన్ విలియమ్సన్ 3, స్టీవ్ స్మిత్ 4, యశస్వీ జైస్వాల్ 5వ స్థానాల్లో నిలిచారు. టెస్ట్‌లో నంబర్ 1 ఆల్ రౌండర్‌గా రవీంద్ర జడేజా కొనసాగుతున్నాడు. ఇంతకు ముందు 7వ స్థానంలో ఉన్న జో రూట్ ఇప్పుడు 8వ స్థానానికి పడిపోయాడు. గస్ అట్కిన్సన్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకున్నాడు. టాప్ 5 లో ఎలాంటి మార్పు లేదు. టెస్టు ఆల్ రౌండర్లలో జడేజా ఆదిపత్యం కొనసాగుతోంది. 405 రేటింగ్ పాయింట్లతో జడేజా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న మెహదీ హసన్ కంటే ఏకంగా 100 రేటింగ్ పాయింట్లు అధికంగా జడేజా ఖాతాలో ఉన్నాయి. బెన్ స్టోక్స్ 3, వియాన్ ముల్డర్ 4, పాట్ కమిన్స్ 5వ స్థానాల్లో ఉన్నారు.



# ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

**● ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి ● భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్**

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళు ‿గా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్



అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నా డు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్దం చేయాలని అశ్విన్ సూచించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఆకాశ్ దీప్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా ఆడారని, అలాంటి వాళ్లను ప్రొత్స హించాలని, అర్షదీప్ సింగ్ లాంటి యువ బౌలర్లను సిద్ధం చేయాలని తెలిపాడు. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల అండర్స న్-టెండూల్కర్ ట్రోఫీ 2-2 తో డ్రాగా ముగిసి న సంగతి తెలిసిందే. తొలి, మూడో టెస్టులో ఇంగ్లాండ్ గెలవగా, రెండు, ఐదో టెస్టులో ఇండియా గెలిచింది. నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. భారత కెప్టెన్ శుభమాన్ గిల్, ఇంగ్లాండ్ విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.

# భరత్ విజయంపై బుమ్రా ఆనందం



అంతగా అనుభవం లేని యువ జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుతమైన ఫలితాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఐదు టెస్టుల సిరీస్ ను 2-2తో సమం చేసింది. తాజాగా ఈ విజయంపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆనందం వ్యక్తం చేశాడు. సుదీర్ఘమైన ఈ టెస్టు సిరీస్ ఎన్నో మధురానుభుతులను నింపిందని పేర్కొన్నాడు. చాలా కఠినమైన, పోటీతత్వంతో కూడిన ఈ సిరీస్ ద్వారా ఎంతో నేర్చుకున్నమాని సోషల్ మీడియా వేదిక ఇన్ స్టాగ్రామ్ లో పోస్టు చేశాడు. అనంతరం నెక్ట్స్ ఏంటి.. అని సరదాగా అభిమానులను ప్రశ్నించాడు. చాలా మంది యువకులతో కూడిన టీమిండియాలో బుమ్రాతోపాటు కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు మాత్రమే అంతర్జాతీయ టెస్టుల్లో సుదీర్ఘ అనుభవం ఉండగా, మహ్మద్ సిరాజ్ కు కాస్త ఎక్స్ పిరియన్స్ ఉంది. అయినప్పటికీ, కఠినమైన ఇంగ్లాండ్ గడ్డపై ఆ జట్టును సవాలు చేసి, దాదాపు ప్రతి టెస్టులో ఇండియానే డామినేట్ చేసింది. ఆఖరుకు సిరీస్ ను కూడా ఎవరూ ఊహించని విధంగా 2-2తో సమం చేసింది. ఈ సిరీస్ లో ముందే చెప్పినట్లుగా బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాడు. అయినప్పటికీ నాలుగో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా 14 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో రెండు ఫైఫర్ లు ఉండటం విశేషం. తను ఆడని రెండు టెస్టుల్లోనే టీమిండియా గెలుపొందడం విశేషం. మరోవైపు ఈ టూర్ గురించి భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ కూడా ఎమోషనల్ గా పోస్టు పెట్టాడు. ఈ టూర్ లో తాను చాలా పొందానని, మరిచి పోలేదని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. కఠినమైన పరిస్థితులకు నిలబడి, జట్టు ప్రదర్శించిన పోరాట పటిమను చూసి తను గర్వ పడుతున్నానని పేర్కొన్నాడు. దేశానికి ప్రాతినిథ్యం వహించడం ఎంతో గర్వపడే విషయమని పంత్ చెప్పుకొచ్చాడు. జట్టు కోసం ఆటగాళ్లంతా ప్రాణం పెట్టి ఆడుతారని గుర్తు చేశాడు. ఈ టూర్ లో తమకు అండగా నిలిచిన సపోర్టు స్టాఫ్ కు , అభిమానులకు థాంక్స్ చెప్పాడు. తమ జట్టు చాలా ఆకలితో ఉందని, ఐకమత్య ంతో మరింత క్రికెట్ ను ముందుకు తీసుకుపోవడానికి సిద్దంగా ఉన్నామని పేర్కొంటూ, సిరీస్ కు సంబం ధించి కొన్ని ఫొటోలను షేర్ చేశాడు. ఇక నాలుగో టెస్టు వరకు ఆడిన పంత్.. ఆ టెస్టులో పాదం గాయంతో దూరమయ్యాడు. అయినప్పటికీ ఆ టెస్టులో కీలక దశలో బ్యాటింగ్ చేసి, స్ఫూర్తి నింపాడు.



# ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌కు వాషింగ్టన్ సుందర్ ఎంపిక

ఇంగ్లాండ్ పర్యటనను టీమ్ఇండియా ఘనంగా ముగించింది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను యువ భారత్ 2-2తో సమం చేసుకొని సగర్వంగా సత్తాచాటింది. ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదిరే బ్యాటింగ్‌తో జట్టును ముందుండి నడిపించగా, మిగతా సహచరుల నుంచి సహకారం లభించింది. ముఖ్యంగా సిరీస్‌లో ఓవల్ వేదికగా జరిగిన చివరి టెస్టులో టీమ్ఇండియా థ్రిల్లింగ్ విక్టరీ అందుకుంది. అయితే సిరీస్ ఆసాంతం టీమ్ఇండియ సమష్ఠి కృషితో రాణించింది. గిల్ 754 పరుగులతో సిరీస్‌లోనే టాప్ స్కోరర్‌గా నిలువగా, ఓపెనర్ కేఎల్ రాహుల్ 532 పరుగులతో ఆకట్టుకున్నారు. ఇక సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా సత్తా చాటాడు. బ్యాటింగ్‌లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి రాణించాడు. రిషభ్ పంత్ 479 రన్స్ చేయగా, యంగ్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 411 విలువైన పరుగులు చేశాడు. బౌలింగ్‌లో మహ్మద్ సిరాజ్ 23 వికెట్లతో సత్తా చాటి, సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. అతడి తర్వాత భారత్‌లో జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ చెరో 14 వికెట్లతో ఆకట్టుకున్నారు. ఆకాశ్ దీప్ కూడా 13 వికెట్లతో మెరిశాడు. ఇలా జట్టులోని అందరూ రాణించి, టీమ్ఇండియాకు అత్యుత్తమ సిరీస్‌ల్లో ఒకటిగా ఈ పర్యటనను మలిచారు.అయితే సిరీస్‌లో ఆఖరి మ్యాచ్ అనంతరం టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ప్లేయర్‌కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు' ఇచ్చింది. అయితే ఈ అవార్డు శుభ్‌మన్ గిల్ లేదా రాహుల్, జడేజా, పంత్, జైస్వాల్‌ను వరిస్తుందని అనుకుంటే మేనేజ్‌మెంట్ యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఎంపిక చేసింది. అతడికి సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఈ మెడల్ అందించాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో ప్లేయర్లంతా చప్పట్లతో సుందర్‌ను ప్రశంసించారు. దీనిపై సుందర్ స్పందించాడు. ఇంగ్లాండ్ గడ్డపై వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం దక్కడం గొప్ప అనుభూతి అని అన్నాడు. ఎప్పుడూ బాగా రాణించాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. అలాగే ఒక జట్టుగా, తాము రోజూ కొత్త ఎనర్జీతో ఆడినట్లు తెలిపాడు. ముఖ్యంగా ఫీల్డింగ్ పరంగానూ ఒకరికొకరు అండగా నిలిటినట్లు పేర్కన్నాడు. ఈ ప్రజెంటేషన్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆడే అవకాశం సుందర్‌కు దక్కలేదు. కానీ, ఎడ్జ్‌బాస్టన్‌గా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో సుందర్ బరిలోకి దిగాడు. అక్కడ్నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ అతడు ఎంపికయ్యాడు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్టులో జడేజాతో అద్భుతంగా భాగస్వామ్యం నిర్మించాడు. సూపర్ సెంచరీతో భారత్‌ను ఓటమి నుంచి తప్పించి, డ్రా చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 47.33 సగటుతో 284 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, ఓ హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఇక బౌలింగ్‌లోనూ ఏడు వికెట్లు పడగొట్టి రాణించాడు. ముఖ్యంగా లార్డ్స్ టెస్టులో తీసిన నాలుగు వికెట్లు అత్యంత కీలకం అయ్యాయి.

# శుభమన్ గిల్‌కు ఐసీసీ అరుదైన గౌరవం

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచిన గిల్, ఇప్పుడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఇది అతనికి నాలుగోసారి ఈ అవార్డు గెలుచుకునే అవకాశం వచ్చింది. జూలై 2025కు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు ఆటగాళ్లు నామినేట్ అయ్యారు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ ఉన్నారు.జూలై నెలలో శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 94.50 సగటుతో ఏకంగా 567 పరుగులు చేశాడు. ఇందులో బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంతేకాకుండా, నాలుగో టెస్టులో 103 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ ఇప్పటికే మూడు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025) ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇప్పుడు నాలుగోసారి ఈ అవార్డును అందుకోవాలని ఆశిస్తున్నాడు. సౌతాఫ్రికాకు చెందిన ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల్లో అతను 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు, రెండో టెస్టులో కెప్టెన్‌గా 367 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో టెస్ట్ క్రికెట్‌లో సౌతాఫ్రికా తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించి 7 వికెట్లు పడగొట్టాడు. అతని అద్భుతమైన ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు.ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా ఈ అవార్డుకు నామినేట్ అయ్యాడు. జూలైలో భారత్‌తో ఆడిన మూడు టెస్టుల్లో స్టోక్స్ 50.20 సగటుతో 251 పరుగులు చేసి, 26.33 సగటుతో 12 వికెట్లు తీశాడు. లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ ముగ్గురిలో ఎవరు ఈ నెల అవార్డును గెలుచుకుంటారో చూడాలి.



# రక్తదానం అనగానే నేను గుర్తుకు రావడం పూర్వజన్మ సుకృతం: చిరంజీవి



"రక్తదానం అనగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ సుకృతం" అని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో మాట్లాడుతూ చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో తేజ సజ్జాతో కలిసి చిరంజీవి పాల్గొన్నారు. రక్తదానం గొప్పతనాన్ని వివరిస్తూ ఓ జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివాకే బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని గుర్తుచేసుకున్నారు. ఆ జర్నలిస్ట్ కు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంపుకు హాజరైన వారికి, రక్తదానం చేసిన వారికి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.


**రాజకీయాలకు దూరంగా ఉంటున్నా..**

కొంతకాలంగా తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. అయితే, ఇటీవల ఓ రాజకీయ నాయకుడు తనను అకారణంగా దూషించారని చెప్పారు. ఆ తర్వాత సదరు నాయకుడు ఓ ప్రాంతానికి వెళితే.. అక్కడ ఓ మహిళ ఆయనకు ఎదురు తిరిగిందని చెప్పారు. చిరంజీవిని ఎందుకు దూషించావంటూ ఆయనను నిలదీసింది. ఈ సందర్భంగా సదరు మహిళ భావోద్వేగానికి గురైందని చిరంజీవి తెలిపారు. ఆ వీడియో తనదాకా రావడంతో సదరు మహిళ ఎవరు.. ఎందుకు అంతగా భావోద్వేగానికి గురైందని ఆరా తీసినట్టు పేర్కొన్నారు. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని, అందుకే తానంటే ఆమెకు గౌరవమని తెలిసిందని, ఆమె మాటలు విన్నాక తన హృదయం ఉప్పొంగిందని చిరంజీవి తెలిపారు.

**సోషల్ మీడియాలో ట్రోల్స్ పై..**

సోషల్ మీడియాలో విమర్శలపై ఎందుకు స్పందించరంటూ చాలామంది తనను అడుగుతుంటారని చిరంజీవి చెప్పారు. ఆ విమర్శలు, ట్రోల్స్ పై తాను స్పందించాల్సిన అవసరం లేదని, తాను చేసిన మంచి పనులే మాట్లాడతాయని వివరించారు. 'నేను చేసిన మంచి పనులు, నా అభిమానుల ప్రేమానురాగాలే నాకు రక్షణ కవచాలు' అని అన్నారు. "మనల్ని ఎవరైనా మాటలంటే మనం చేసిన మంచే సమాధానం చెబుతుంది. అందుకే నేను ఎప్పుడూ దేనికీ స్పందించను. నాలాగా మంచి చేసే నా తమ్ముళ్లకు సాయంగా ఉంటాను. ఇతర దేశాల్లో ఉన్న అభిమానులు కూడా నా మాటను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానం చేస్తున్నారు. వాళ్లందరికీ అభినందనలు" అని చిరంజీవి పేర్కొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు





జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

# ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ



అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.

# 'డేవిడ్ రెడ్డి'గా మంచు మనోజ్.. ఆసక్తికరంగా మూవీ పోస్టర్




విలక్షణ నటుడు మంచు మనోజ్ చాలా కాలం తర్వాత ఒక భారీ చారిత్రక యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తన 21వ చిత్రంగా 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్‌ను ప్రకటించారు. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 21 ఏళ్లు పూర్తయిన ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఈ కొత్త ప్రాజెక్ట్‌ను వెల్లడించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేయగా, అది ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా 1897 నుంచి 1922 మధ్య కాలంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నేపథ్యంలో సాగుతుందని చిత్రబృందం తెలిపింది. కుల వివక్ష నుంచి పుట్టి, బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించిన ఒక సామాన్య యోధుడి సాహసగాథగా 'డేవిడ్ రెడ్డి'ని తెరకెక్కించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో పుట్టి, ఢిల్లీలో పెరిగి, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలిస్తున్నాడు" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై అంచనాలను పెంచుతోంది. ఇందులో మనోజ్ మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. హనుమ రెడ్డి యక్కంటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, మోటూకూరి భరత్, నల్లగంగుల వెంకట్ రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నామని దర్శకనిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. "సినిమాల్లో నా 21 ఏళ్ల ప్రయాణం పూర్తయింది. నేను ప్రేమించే పనిని ఇంకా చేస్తున్నందుకు ఆశీర్వదించబడినట్లు భావిస్తున్నాను. అదే ప్రేమ, ఆశతో నా 21వ చిత్రం 'డేవిడ్ రెడ్డి'ని ప్రకటిస్తున్నాను. ఇది ఒక ఉద్వేగభరితమైన చారిత్రక యాక్షన్ డ్రామా. రాబోయే ప్రయాణం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను" అని మనోజ్ పేర్కొన్నారు.

# పుష్ప-2 తొక్కిసలాటపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదును పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్, సినిమా థియేటర్ వద్ద తగిన భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని అలాగే ఈ సంఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

# 'ఘాట్ లో ఘాటీలే ఉంటారు సార్'.. పవర్ ఫుల్ గా ఘాటీ ట్రైలర్..



స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి.. ఇప్పుడు కెరీర్ లో మళ్ళీ స్పీడ్ పెంచింది. చివరగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో వచ్చి మంచి విజయాన్ని అందుకున్న అమ్మడు.. ఇప్పుడు ప్రతిష్టాత్మక మూవీ ఘాటీతో సందడి చేయనుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఆ సినిమా కూడా ఒకటన్న విషయం తెలిసిందే. విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాను క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే అనుష్క, క్రిష్ కాంబోలో వచ్చిన వేదం మూవీ మెప్పించింది. ఇప్పుడు మరోసారి కాంబో రిపీట్ అవ్వడంతో అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ పాజిటివ్ బజ్ క్రియేట్ చేసి అంచనాలు పెంచాయి. తాజాగా మూవీ ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. విడుదల తేదీపై కూడా క్లారిటీ ఇచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. థియేటర్లలో చిత్రం ప్రేక్షకులను అలరించనుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. అదే సమయంలో ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినీ ప్రియులను ఆకట్టుకుని దూసుకుపోతోంది. ట్రెండింగ్ లో కూడా నిలిచింది. ఘాట్లకు చెందిన వ్యక్తిగా అనుష్కను పరిచయం చేశారు మేకర్స్. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుంటుంది. ఆమె పార్ట్ టైమ్‌లో బస్ కండక్టర్ గా పని చేస్తుంటుంది. ఆ టిపికల్ జాబ్ లో కూడా స్ట్రాంగ్ గా వర్క్ చేస్తుంటుంది. విక్రమ్ ప్రభు ఆమె ప్రేమికుడిగా, విప్లవకారుడిగా కనిపిస్తాడు. చైతన్య రావు, జాన్ విజయ్, రవీంద్ర విజయ్ విరోధులుగా.. జగపతి బాబు పోలీసు అధికారిగా కనిపిస్తారు. సినిమాలో అనుష్క నేరస్థురాలిగా మారిన ఓ బాధితురాలిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఆమె చేతి పైన ఓ విచిత్రమైన టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఓవరాల్ గా అనుష్కను ఫుల్ వైలెంట్ గా చూపించారు మేకర్స్. అనుష్క కనిపించిన ప్రతి షాట్ చూడటానికి ఒక విందుగా ఉంటుంది. ఘాట్ లో ఘాటీలే ఉంటారు సార్ అంటూ ఆమె చెప్పే డైలాగ్స్ అదిరిపోయాయి. కఠినమైన కథను ప్రేక్షకులను భావోద్వేగాలతో కదిలించే విధంగా చెప్పడానికి దర్శకుడు క్రిష్ చాలా ప్రయత్నించినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు బిగ్ అసెట్ గా నిలిచింది. యాక్షన్ సీన్స్ అదిరిపోయాయి. %ఖఎ% క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. ఓవరాల్ గా ట్రైలర్ ను మేకర్స్ బాగా కట్ చేశారని చెప్పాలి. ష్యూర్ షాట్ విన్నర్ గా నిలిచిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని భారీగా రేపింది.

# నిజంగా అందాల రాశి



ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా 2014లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన రాశి ఖన్నా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా బ్రేక్ తీసుకుని రాలేక పోయాయి, అంతే కాకుండా అవి ఏవీ హీరోయిన్ పాత్రలు కాకపోవడంతో రాశి ఖన్నా టాలీవుడ్‌లో ఊహలు గుసగులాడే సినిమా తర్వాత బిజీగా మారింది. బ్యాక్ టు బ్యాక్ రవితేజతో బెంగాల్ టైగర్, సాయి ధరమ్ తేజ్‌తో సుప్రీమ్, ఎన్టీఆర్ జై లవకుశ, వరుణ్ తేజ్ తో తొలి ప్రేమ ఇలా చాలా సినిమాల్లో నటించింది. ఎన్టీఆర్‌తో మినహా మరే స్టార్ హీరోతో రాశి ఖన్నా సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోలేదు. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ నుంచి ఈమెకు ఆఫర్లు చాలా తక్కువగా వస్తున్నాయి. అయితే లక్కీగా బాలీవుడ్, కోలీవుడ్ నుంచి ఈమెకు వరుస ఆఫర్లు వస్తున్నాయి. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా రాశి ఖన్నా కెరీర్ మరింత స్పీడ్ అందుకున్నట్లు అయింది. వైట్ డ్రెస్‌లో అందాల రాశి సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను రాశి ఖన్నా షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. రాశి అందమైన ఫోటోలు షేర్ చేసిన ప్రతిసారి వైరల్ కావడం జరుగుతుంది. మరోసారి అందాల రాశి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఏ హీరోయిన్ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవ్వడం కామన్ విషయం. అలాంటిది రాశి ఖన్నా ఫోటోలు షేర్ చేస్తే వైరల్ కాకుండా ఉంటుందా.. అందాల రాశి ఖన్నా ఆకట్టుకునే అందంతో మరోసారి సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ రాశి ఖన్నా సొంతం అంటూ ఈ ఫోటోలకు చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ డ్రెస్ లో రాశి ఖన్నా మెరిసి పోతుందని, పేరుకు తగ్గట్లుగా ఈమె అందాల రాశి అనడంలో ఏమాత్రం డౌట్ లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656